17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 19 జూలై 2024 | పేజీలు 14

మధ్యాహ్న భోజనం పథకం

# సక్రమంగా అమలు చేయాలి

## కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: మధ్యాహ్న భోజనం పథకం సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం పుట్టపర్తి పట్టణ సమీపంలోని చిన్నంపల్లి జడ్పీ హైస్కూల్ నందు మధ్యాహ్నం భోజనం పథకంకు సంబంధించి నిల్వ ఉంచిన సరుకులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని, ముఖ్యంగా గుడ్లు, చిక్కీ, రాగి జావా సక్రమంగా అందించాలని సూచించారు. బాల బాలికలు పేదరికం కారణంగా పాఠశాలకు వెళ్ళడం మానివేయకూడదనే ఉద్దేశంతోఅన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకం ఇది అని, పాఠశాలలో నిర్వహించే అన్ని పని దినాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలబాలికలను ఆకలి బాధ నుంచి దూరం చేయడం, పాఠశాలలో చేరేవారి సంఖ్యను, హాజరు అయ్యేవారి సంఖ్యను పెంచడం, పిల్లల్లో సామాజిక సమ భావన పెంపొం దించడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, ఈ పథకం యొక్క ముఖ్య ఉదేశమని తెలిపారు. మధ్యాహ్న భోజనం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించాలని, పాఠశాలల్లో అందిస్తున్న

మిగతా 2లో

జిల్లా నూతన ఎస్పీగా కె.వి.మురళీకృష్ణ

# పదవీ బాధ్యతల స్వీకరణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్
అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా కె.వి.మురళీకృష్ణ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. అనకాపల్లి ఎస్పీగా 15 నెలలు పనిచేశాను. అక్కడ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు చేపట్టాం. సాధారణ బదిలీలలో భాగంగా అనంతపురం జిల్లా ఎస్పీగా నియమించారు. ప్రతిష్ఠాత్మకమైన అనంతపురం జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకోవడం ఆనందంగా ఉంది. ఈ జిల్లా ఎస్పీగా నాకు అవకాశమిచ్చిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, రాష్ట్ర డిజిపి కి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటైన బేసిక్ పోలీసింగ్ లో భాగమైన అంశాలపై దృష్టిపెడతాం. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పట్ల ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు మరింత సేవలు అందేలా కార్యాచరణ రూపొందిస్తాం. గంజాయి నియంత్రణపై చట్టపరమైన గట్టి చర్యలు తీసుకుంటాం. గంజాయి అక్రమ రవాణాదారులు, విక్రేతలు, వినియోగదారులను గుర్తించి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తాం. జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం తీసుకుంటాం. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా

మిగతా 2లో



# సుపరిపాలనకు మరో ముందడుగు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మరో మంచి ఆలోచన..

- జిల్లాలో అన్ని శాఖల పరిధిలో మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యం
- 103 శాఖలు రోజువారి నివేదికలు అందించాలి
- ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలపై రోజు మానిటరింగ్ చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, మేజర్న్యూస్ :
జిల్లాలో సుపరిపాలనలో మరో అడుగు ముందుకు వేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరో మంచి ఆలోచనకు బీజం వేశారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలో మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యంగా జిల్లాలో ఉన్న దాదాపు 103 శాఖల పరిధిలో రోజువారి నివేదికలు అందించేవిధంగా చర్యలు చేపట్టారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు, తదితర అంశాలపై రోజు మానిటరింగ్ చేసేలా దృష్టి సారించారు. ప్రతిరోజు డ్రైవ్ చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీని ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం ఉంటుందని ఆలోచించి రోజువారి నివేదికలను అన్ని శాఖలు అందించేలా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టారు. ఈ విషయమై గురువారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఇతర కార్యక్రమాలు, తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న దాదాపు 103 శాఖలు కూడా రోజువారి నివేదికలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలపై రోజు మానిటరింగ్ చేయాలన్నారు. కొన్ని కార్యక్రమాలపై ప్రతిరోజు ఫాలోఅప్ చేయాలని, రోజు డ్రైవ్ చేపట్టడం

02 పేజీలో



# భూ కబ్జాదారులను వదిలే ప్రసక్తే లేదు

- మతాన్ని అడ్డు పెట్టుకొని రాజకీయం చేస్తే సహించం
- ఎమ్మెల్యే పేరు చెప్పుకొని అక్రమాలకు పాల్పడితే తాట తీస్తా
- వైసీపీ నాయకుల కబ్జాలను వెలికి తీస్తాం
- విచ్చల విడిగా ఐదేళ్ల పాటు కబ్జాలు చేశారు
- ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తా
- నియోజకవర్గ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తా
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్న్యూస్ : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ కబ్జాలు, సహజ వనరులను అడ్డగోలుగా దోచేశారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ

మిగతా 3లో

# ఎర్రగుంట్ల వద్ద విద్యార్థుల బస్సు బోల్తా

- మద్యం మత్తులో డ్రైవర్
- విద్యార్థులకు స్వల్ప గాయాలు
- తప్పిన పెను ప్రమాదం
- నగర శివారులోని ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు
- పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని రాప్తాడు మండలం ఎర్రగుంట్ల వద్ద నగర శివారులోని వికలాంగుల కాలనీలో ఉన్న ఎస్ ఆర్ కె పాఠశాల విద్యార్థుల బస్సు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. పాఠశాల బస్సును నడుపుతున్న డ్రైవర్ కృష్ణమూర్తి పూర్తిగా మద్యం మత్తులో ఉండి బస్సును నడిపాడు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నప్పటికీ 70 మంది విద్యార్థులతో కూడిన బస్సును అతనికి అప్పగించారు. అసలే పెను ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితి ఉండగా నిర్లక్ష్య వైఖరితో అతనికే పసి ప్రాణాలను పణంగా పెట్టి బస్సు నడిపే విధంగా నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరించారు. బస్సు రాప్తాడు మండలంలోని ఎర్రగుంట్ల వద్ద ఒక్కసారిగా రోడ్డు దాటి పక్కనే ఉన్న గుంతలోకి పడిపోయింది.

మిగతా 3లో

## మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

పోషకాహారం తీసుకోకపోవడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులకు రక్తహీనత (అనీమి యా)తో పాటు ఇతర పోషకాహార లోప సమస్యలు తలెత్తుతాయని వివరించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతం ప్రకారం భోజనం సిద్ధం చేయాలన్నారు. వంట చేసే ప్రదేశం శుభ్రంగా ఉండాలని, విద్యార్థులు భోజనం చేసిన తర్వాత కూడా శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాస్ పైనే వంటలు వండాలని సూచించారు. మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణపై అధికారులు తరచుగా పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఆ సమయంలో గుర్తించిన రిమార్కులను తనకు సమర్పించాలన్నారు. విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ వివరాలపై ఆయన ఆరా తీశారు.

## జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా పోలీసు అధికారుల సంఘం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీక రించిన ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఈరోజు జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, మిగితా జిల్లా సభ్యులైన గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, శివ ప్రసాద్, లక్ష్మీనారాయణ, ఆనంద్ లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా నూతన ఎస్పీగా కె.వి.మురళీకృష్ణ పదవీ బాధ్యతల స్వీకరణ

▸▸ మొదటి పేజీ తరువాయి

పని చేస్తాం. నిష్పక్షపాతంగా, చట్టపరంగా వ్యవహరిస్తాం. ఎవరైనా విఘాతం కల్గిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తాం. క్షేత్రస్థాయిలో మహిళా సమస్యలను గుర్తించి తగు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వాళ్లకు... వాళ్ల యెడల నేరాలకు పాల్పడిన వాళ్లను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది. జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కళాశాలల యజమానులు, పరిశ్రమల యజమానుల సహకారం తీసుకుంటాం. జిల్లాలో పని చేస్తున్న హెూంగార్డుల నుండీ పోలీసు సిబ్బంది, అధికారులు మరియు వారి కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తాం. పోలీసులకు అవసరమైన సంక్షేమ చర్యలను తీసుకుంటాం. ప్రజలతో మమేకమై మెరుగైన సేవలు అందిస్తూ పోలీసుశాఖ పట్ల విశ్వాసాన్ని, ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేస్తాం. పోలీసులు, మీడియా కలిసి సుహృద్భావ వాతావరణంలో ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తాం అని తెలిపారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడమే లక్ష్యంగా ఇంటింటి సర్వే

**: డిప్యూటీ పారామెడికల్ అధికారి తిప్పేస్వామి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కుష్టు వ్యాధి వంశ పార్యం పరంగా వచ్చేది కాదని, ఇది కేవలం ఒక దీర్ఘకాలిక అంటు వ్యాధి అని, వ్యాధి లక్షణాలను గుర్తించి వెంటనే ఎన్డిటి చికిత్స చేసుకోవడంతో కుష్టు వ్యాధి నయమవుతుందని డిప్యూటీ పారామెడికల్ అధికారి తిప్పేస్వామి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం కుష్టు వ్యాధి బాధితులను గుర్తించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించగా, డిపిఎమ్ఓ తిప్పే స్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాధి లక్షణాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రై అనే సూక్ష్మ క్రిమి వల్ల వస్తుందని తెలిపారు. ఈ వ్యాధి ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుందని , స్పర్శ లేని రాగి రంగు మచ్చలు చర్మంపై కలిగి ఉండడం వ్యాధి లక్షణంగా సూచించారు. కుష్టు వ్యాధి పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించిన వికలత్వం పొందే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి, వారికి వ్యాధి నిర్మూలన పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణతో వైద్య ఆరోగ్య సిబ్బంది ముందుకు సాగుతుందని డిపిఎమ్ఓ తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకుడు సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ శంకర్, ఏఎన్ఎం సుకన్య, ఆశా కార్యకర్తలు ఆనందలక్ష్మి, కళావతి, ప్రభావతి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు మరో ముందడుగు

▸▸ మొదటి పేజీ తరువాయి




ద్వారా ఆయా శాఖల పరిధిలో మంచి ఫలితాలు వస్తాయన్నారు. రోజువారిగా రెవెన్యూ సర్వీసెస్, డ్వామా ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పలు శాఖల పరిధిలో కొన్ని కార్యక్రమాలను సమీక్ష చేయడం జరుగుతుందని, అలా కాకుండా అన్ని శాఖల పరిధిలోనూ రోజు మానిటరింగ్ చేయడం ద్వారా తాజాగా ( అప్ టు డేట్) వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు. రోజువారి నివేదికలు అందించడం వల్ల జిల్లా పనితీరు మరింత మెరుగుపడుతుందన్నారు. ఆయా శాఖల పరిధిలో సీజన్లో ఆ కార్యక్రమం ఉండకపోయినా ఇది సీజన్ కాదు అనే నిల్ రిపోర్ట్ కూడా ఇవ్వాలన్నారు. జిల్లాలో మొత్తం 103 శాఖలను లిస్ట్ అవుట్ చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖలు సమానంగా పనిచేయాలని, ఉన్నతాధికారులు అడిగినా అడగకపో యినా జరగాల్సిన పని జరగాలని, అందరూ అనుకున్నంత వేగంగా పనిచేస్తే జిల్లాలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఆయా శాఖల పరిధిలో ఆన్లైన్ పోర్టల్ కు సంబంధించి కూడా రిపోర్టులు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారి అంటే చాలా బాధ్యత ఉన్న హెూదా అని, మంచి సాధన, కేటాయిం చిన లక్ష్యాలను చేరుకోవడం ద్వారా మీకు ఇచ్చిన హెూదాకు న్యాయం చేయాలని, అందరికీ క్రమశిక్షణ ఉండాలన్నారు. ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలో ఎలాంటి పథకాలు ఉన్నాయి అనేది ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆయా శాఖల పరిధిలో వివిధ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి అనేక పథకాలు ఉన్నాయని, వాటికి సంబంధించి డైలీ రిపోర్టింగ్ మేనేజ్మెంట్ చేసి వివరాలు అందించాలన్నారు. అన్ని శాఖల పరిధిలో ప్రొఫార్మా ద్వారా ఆన్లైన్ రిపోర్ట్ అందించాలన్నారు. వెంటనే రోజువారి నివేదికలను 24 గంటల్లోగా అన్ని శాఖలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ పథకాలపై అవగాహన కల్పించుకోవాలని, నివేదికలను అందించేందుకు ప్రణాళిక పక్కాగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోజువారి నివేదికలు అందించడం ద్వారా అధికారులు మరోచోటకి మారినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. వచ్చే సోమవారం నుంచి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షను నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ డిడి ఫిరోజ్ ఖాన్, మైన్స్ డిడి నాగయ్య, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, డీఎస్ఓ శోభారాణి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, చేనేత జౌళి శాఖ ఏడి అప్పాజీ, మార్కెటింగ్ ఏడీ చౌదరి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిసిఓ అరుణకుమారి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, డిపిఎం ఆనంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ చంద్ర, డీఆర్డీఏ ఏపిడి ఈశ్వరయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జలధితో ముగిసిన మొహరం ఉత్సవాలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం వ్యాప్తంగా మొహరం ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం కాలభై పీర్ల దేవుడు ప్రత్యేకంగా అలంకరించి ప్రధాన రహదారి గుండా జలదికి పోవడంతో మొహరం ఉత్సవాలు పూర్తి అయ్యాయి. మండల వ్యాప్తం గా బుధవారం సాయంత్రానికి పీర్ల దేవుళ్ళు జలాధికి తరలి వెళ్లారు. కనేకల్ మండల కేంద్రంలో ఉండే కాలభై పీర్ల దేవుడు ప్రత్యేకం గా ప్రతి ఏటా ఒక్కరోజు ఆలస్యంగా జలాధి కి తరలి వెళ్లడంతో వేలాది మంది భక్తులు స్వామివారి వెనకాల జలాధికి తరలివెళ్లారు. ఉదయాన్నే కాలభై పీర్ల దేవునికి చక్కర చదివింపులు, తులాభారాలు చేసి భక్తులు తమ కోర్కెలను తీర్చుకున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నియంత్రణకు చర్యలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అతిసార, డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాం టి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నిర్మూలనకు, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, ఈఓఆర్డి. సత్య బాబు, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, మండల పరిషత్ పరిపాలన అధికారి భాస్కర్ బాబు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండల కేంద్రంలో గురువారం డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటా రని అధికారులు సూచించారు. సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో దోమ పుట్టరాదు, దోమ కుట్ట రాదు అని అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విస్తృతంగా చేపట్టాలని సూచించారు. దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని, గుడ్ నైట్, ఆల్ అవుట్, మస్కిటో కాయిల్స్ లాంటి వాటిని వాడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వి. కొత్తకోట గ్రామ సర్పంచ్ తిమ్మరాజు, పంచాయతీ కార్యదర్శులు మూనాఫ్, భాష, బాబా ఫక్రుద్దీన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని వినతులు

**తనకల్లు ,మేజర్ న్యూస్ :** జిల్లాలోని రైతులు వ్యవసాయ కార్మికులు పౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం మండలం లోని రైతు సంఘం నాయకులు సచివా లయాల్లోని అధికా రులకు వినతి పత్రం సమర్పించారు. రైతులకు గత ఏడాది కలుప్ సీజన్లో తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలకు బీమా పరిహారం చెల్లిం చాలని, బ్యాంకుల అని రుణాలు మాఫీ చేసి కేరళ తరహాలో రైతు విమోచన చట్టం చేయాలని, మోటార్లకు మీటర్లు బిగించే జీవో నెంబర్ 22 రద్దు చేయాలని, హౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను అందిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఫిడే 100వ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్ బ్లిట్జ్ చెస్ టోర్నమెంట్ పోస్టర్లను విడుల చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్న్యూస్ : ఫిడే 100గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్ బ్లిట్జ్ చెస్ టోర్నమెంట్ పోస్టర్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు ఈశ్వర్ లు ఆవిష్కరించారు. ఫిడే (వరల్డ్ చెస్ ఫెడరేషన్) ప్రపంచ చదరంగ సమాఖ్య ఆవిర్భవించి 100 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా 50దేశాల్లో ఒకే రోజులో 640చెస్ టోర్నమెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మన భారతదేశంలో 71పైగా టోర్నమెంట్లు నిర్వహిస్తుండగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి జిల్లాలోనూ మరియు అనంతపురం జిల్లాలో దీనికి సంబంధించిన టోర్నమెంట్ నిర్వహిస్తున్నాము. అనంతపురం జిల్లాలోని గుంతకల్లులో మాంటిస్సోరి స్కూల్లో సంబంధిత టోర్నమెంట్ ఈ నెల 20వ తేదీన జరుగుతోంది. కావున అందరూ రిజిస్ట్రేషన్ చేసుకుని టోర్నమెంట్ నందు పాల్గొనవలసిందిగా కోరారు.

## నేడు సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పురపాలక సంఘం కార్యాలయం నందు సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

## ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ మహిళా విభాగ క్రికెట్ టోర్నమెంట్ : అతిథిగా హాజరైన కొత్తపల్లి మల్లికార్జున



**తాడిపత్రి మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ క్రికెట్ టోర్నమెంటులో మొదటి మహిళల క్రికెట్ మ్యాచ్ గురువారం ప్రారంభించారు . ఈ క్రికెట్ టోర్నమెంట్ సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు ఏపీ మోడల్ స్కూల్ మొట్టమొదటి మ్యాచ్ జరిగినది. ఈ మ్యాచ్ కి ముఖ్యఅతిథిగా కొత్తపల్లి మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకు క్రీడల్లో మంచి అవకాశాలు ఉన్నాయని చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తాడిపత్రి తరుపున మీరు క్రీడల్లో పాల్గొని తాడిపత్రి ని దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా చేయాలని ఉద్దేశించారు. అలాగే క్రికెట్ విషయంలో మహిళ ఇండియన్ క్రికెట్ కెప్టెన్ స్మృతి మందానా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోచ్ భార్గవ్, పీఈటీలు నరసింహ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులను వదిలే ప్రసక్తే లేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో కబ్జాలకు పాల్పడ్డారని, వాటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తామని తెలిపారు. వైసీపీ హయాంలో 1.75లక్షల కోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించి 36వేల కోట్లు దోచేశారని వైసీపీపై తీవ్ర స్థాయిలో ఆరోపించారు. జగనన్న కాలనీలో పట్టాల పేరుతో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, వైసీపీ నాయకులు చేసిన భూ కబ్జాలను వెలికి తీస్తామన్నారు. నియోజకవర్గంలో భూ కబ్జాలకు హద్దులు లేవని, ఐదేళ్ల పాటు విచ్చల విడిగా భూ కబ్జాలకు పాల్పడ్డారని, మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కులాలు, మతాలు ప్రస్తావన రాజకీయాలు చేస్తామని కుల రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. అధికారం అడ్డుపెట్టుకొని తప్పులు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. . ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు పరచడం జరిగిందన్నారు. అలాగే సహజ వనరులైన ఇసుక, కంకర గనులను దోపిడికి పాల్పడ్డారని విమర్శించారు. కదిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం చిత్త శుద్ధి కోసం పనిచేస్తామన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు. గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, అవకతవకలపై టిడిపి ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రాలను ఎమ్మెల్యే విడుదల చేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు అహ్మద్‌అలీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు డిజిటల్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సుబ్బరాజు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలై 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు (5రోజులు) నిర్వహించు 'ఆధార్ స్పెషల్ క్యాంప్స్' పై చర్చించుటం, బయో మెట్రిక్ అటెండెన్స్, ఇ-సర్వీసెస్ మొత్తాలను ప్రభుత్వంనకు చెల్లించుట తదితర అంశాలపై సమీక్షా సమావేశం ఎంపీడీవో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బ రాజు, డిజిటల్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే ప్రకృతిలో ఆహ్లాదకరం చోటు చేసుకుంటుంది

### మొక్కలు నాటిన ఎంపిడిఓ, తదితర అధికారులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో అనంతపురం జిల్లా కలెక్టర్ సీఈఓ, పిడి డ్వామా వారి ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఇన్స్టిట్యూషనల్ అవెన్యూ ప్లాంటేషన్ కింద మొక్క లు నాటడం జరిగింది. ప్రతి ఒక్కరు తల్లి, తండ్రి, గురువు, దైవం పేరున మొక్కలు నాటి సంరక్షిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, పరిపాలన అధికారి, ఎపిఓ, ఇసి, టిఎ, ఎఫ్ఎ మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

### కాలువపల్లి గ్రామంలో

## జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో గురువారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక పాల్గొని మాట్లాడుతూ జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం ఈ నెల 18వ తేదీ నుండి ఆగస్టు 2వ తేదీ వరకు (లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంప్ గైన్) కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగా కాలువపల్లి గ్రామంలో కార్యక్రమం భాగంగా మహిళలకు ఆశా కార్యకర్తలు, మగవారికి మేలు వాలంటరీ ద్వారా ఇంటి వద్దనే కుష్టి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని అనుమానిత కేసులు ఉంటే గుర్తించి వెంటనే వైద్యాధికారి దగ్గరికి పంపించి వ్యాధి నిర్ధారించి సకాలంలో ఎండి టీ ద్వారా మందులు అందజేసి వ్యాధి నివారించవచ్చునని తెలియజేశారు. వ్యాధిలక్షణాలు చర్మంపై స్పర్శలేనీ మచ్చలు, చెవుల పైన వీపు పైన ఎదపైన నొప్పి లేని గుడిపేలు, కనుబొమ్మలు మరియు కనురెప్పలు వెంట్రుకలు రాలిపోవడం, ముక్కు దిబ్బడ ముక్కలనుంచి రక్తం కారటం, కాళ్లు చేతులు తిమ్మిర్లు ఉండటం, చల్లని లేదా వేడి వస్తువు గుర్తించకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం, చేయి, కాలి వేళ్లు వంకర తిరిగి అంగవైకల్యం రావడం ఈ వ్యాధి లక్షణాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ విజయకుమార్, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, పిహెచ్ఎన్ సరోజ, హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర వైద్య సిబ్బంది ఈశ్వరమ్మ, స్వాతి, సుభాన్, ఎర్రమ్మ, ఆశా వర్కర్స్ గ్రామ సచివాలయం ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ నేషనల్ టీంకు సెలెక్ట్ అయిన విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయ బృందం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన విద్యార్థి సంతోష్ నేషనల్ వాలీబాల్ టీంకు సెలెక్ట్ కావడం జరిగిందని జూలై 23వ తేదీ నేషనల్ పోటీలకు రాజస్థాన్ లోని నోహర్ జిల్లాకు వెళ్లడం జరుగుతుందని ఇందుకోసం బ్రాహ్మణపల్లిలో పనిచేసే ఉపాధ్యాయుడు లక్ష్మణ చొరవతో మండల విద్యాధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ బెలుగుప్ప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, బాలాజీ ఆధ్వర్యంలో మండలం ఇతర ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది సిఆర్ఎంటి వీరి ద్వారా విద్యార్థికి 21500రూపాయలు ఆర్థిక సాయం విద్యార్థికి అందజేయడం జరిగిందని, విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డుకారాదని అన్నారు. అందువలన విద్యార్థికి రూ.21,500లు అందించి త్వరలో జరిగే జాతీయపోటీల్లో గెలుపు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మొక్కలను నాటిన అధికారులు, టిడిపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గురువారం ఇన్స్టిట్యూషన్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం కింద కానుగా, వేప, సుంకేసుల మొక్కలను అధికారులు, సర్పం చ్, మండల టిడిపి నాయకులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ నాటిన మొక్కలను చెట్లుగా పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఒక్కొక్క మొక్కను పెంచేందుకు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, తహసిల్దార్ హరినాథ్‌రావు, మండల విద్యాధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ, ఏవో పృథ్వీసాగర్, ఎస్సై శివ, ఈఓఆర్‌డి మాధవరెడ్డి, సర్పంచ్ సాలిబాయి, మండల టిడిపి నాయకులు కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, తగ్గుపర్తి రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల వద్ద విద్యార్థుల బస్సు బోల్తా





▸▸ మొదటి పేజీ తరువాయి

దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 57 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ మద్యం మత్తులో ఈ తతంగం కొనసాగింది. విద్యార్థులకు స్వల్ప గాయాలతో బయటపడడంతో అందరూ ఊపిరిపించుకున్నారు. డ్రైవర్ తో పాటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నవీన్ కుమార్‌ను బస్సుకు క్లీనర్ గా పంపించారు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రగాయాల పాలైన వారిని రాప్తాడు 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

### పాఠశాల యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం

అనంతపురం నగర శివారులోని ఎస్ఆర్కే పాఠశాల యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం కారణంగా ఈ వ్యవహారం చోటు చేసుకుందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. పూర్తిగా మద్యం మత్తులో ఉన్న బస్సు డ్రైవర్ కృష్ణమూర్తి అజాగ్రత్త కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని అయితే ప్రాణనష్టం ఏమీ జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ అంశానికి సంబంధించి పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి కారణంగానే ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం అత్యంత దూరదృష్టమని తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

### స్థాయికి మించి విద్యార్థులతో బస్సు

ప్రైవేటు పాఠశాలల బస్సులు స్థాయికి మించి విద్యార్థులను తరలించేందుకు పెద్ద ఎత్తున చొరవ చూపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలలకు సంబంధించిన బస్సుల వ్యవహారం అత్యంత దుర్భరంగా మారిందని దీంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాష్ట్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదాల కారణంగా పలువురు విద్యార్థులు తమ ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకుంటున్న అధికారులలో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒక ప్రైవేటు పాఠశాలకు చెందిన యాజమాన్యం పూర్తి నిర్లక్ష్య ధోరణితో మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ను 70 మంది విద్యార్థుల జీవితాలతో కూడిన బస్సును ఆయా ప్రాంతాలకు తరలించేందుకు పంపించడం పై తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆర్టీవో అధికారులు మెరుపు దాడులు నిర్వహించి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### మద్యం మత్తులోనే డ్రైవర్

అనంతపురం జిల్లా ఎర్రగుంట్ల వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుకున్న బస్సు ప్రమాదకటనకు సంబంధించి కృష్ణమూర్తి అనే డ్రైవర్ పూర్తిగా మద్యం మత్తులో ఉన్నాడని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామాంజనేయులు తెలిపారు. అతని వ్యవహారం కనీస స్పృహలో కూడా లేకుండా అంత పెద్ద బస్సును ఎలా నడిపాడు అంటూ ఆయనే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారి పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

## నివాళులర్పించిన మాజీ మంత్రి పల్లె

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గురు వారం మండలంలో గల దిగువపల్లి గ్రామం లో టిడిపి రాష్ట్ర కార్య దర్శి అంజనప్ప తల్లి సాలెమ్మ అనారోగ్యం తో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె ఆ కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట కన్వీనర్ జయచంద్ర, రామానా యుడు, ప్రసాదు, పీట్ల సుధాకర్, పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకండి...

# విఘాతం కల్గిస్తే చర్యలు చేపట్టండి

**బేసిక్ పోలీసింగ్ మెరుగుపరచండి... బీట్లు రీఆర్గనైజ్ చేయండి**

**హెూదాలు మరిచి అందరూ సమిష్టిగా పని చేయండి**

**జిల్లాలో మెరుగైన పోలీసింగ్ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలో ఎస్పీ దిశానిర్ధేశం**



**జిల్లాలోని డీఎస్పీలు, అదనపు ఎస్పీలతో ఎస్పీ ప్రత్యేక సమావేశం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకుండా విఘాతం కల్గిస్తే చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సూచించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిగా జిల్లాలోని డీఎస్పీలు, అదనపు ఎస్పీలతో ఎస్పీ డిపిఓలోని తన ఛేంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా... జిల్లాలోని తాజా పరిస్థితులను సమీక్షించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల్లో భరోసా కల్గించడంలో దోహదం చేసే బేసిక్ పోలీసింగ్ ను మెరుగు పరుచుకోవాలన్నారు. బీట్లు రీ ఆర్గనైజ్ చేయాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ప్రతీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తప్పకుండా తరుచూ గ్రామాల సందర్శన చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి సమస్యలను మొగ్గ దశలో తుంచేయాలన్నారు. సిబ్బంది, అధికారులు అనే తేడా లేకుండా హెూదాలు మరిచి అందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో మెరుగైన పోలీసింగ్ కు ఎలాంటి చర్యలు చేపట్టాలో ఎస్పీ దిశానిర్ధేశం చేశారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, డీఎస్పీలు టి.వి.వి ప్రతాప్, జనార్ధన్ నాయుడు, బి.శ్రీనివాసులు, శివ భాస్కర్ రెడ్డి, బి.వి.శివారెడ్డి, మునిరాజ ( ఏ.ఆర్), ఎస్బీ సి.ఐ ఇందిర పాల్గొన్నారు.

## అనంతపురం రేంజ్ డి.ఐ.జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి ని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ గురు వారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన అనం తరం ఎస్పీ రేంజ్ కార్యాల యంకు వెళ్లారు. డి.ఐ.జిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## అనంతపురం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**: అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీ డాక్టర్ వినోద్ కుమార్ ని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఈరోజు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ కలెక్టర్ కార్యాలయంకు వెళ్లారు. కలెక్టర్‌ని కలిసి మొక్కను అందజేశారు.

## స్నేహలత నర్సింగ్ హెూమ్ వారి ఓదార్యం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజీ విభాగానికి స్నేహలత నర్సింగ్ హెూమ్ మల్లికార్జున రెడ్డి డాక్టర్ అరుణ గారి కుమారుడు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి కార్డియాలజిస్ట్ వారి మిత్రబృందం అమెరికా నుంచి వచ్చి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు గారికి లి26 లక్షల రూపాయల విలువ గల కార్డియాలజీ ఇన్స్ట్రుమెంట్స్ సూపర్ స్పెషాలిటీ కార్డియాలజీ విభాగానికి వచ్చే నిరుపేదలకు అందేలా చూడాలని ఈ పరికరాలను అందజేయడం జరిగింది లి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు డాక్టర్ బీడుపల్లి జగన్మోహన్ రెడ్డి . రోనీ ఫోంటానా డాక్టర్. లారెన్స్ మోస్లీ యు.ఎస్.ఎ. ఎంఎస్ రోసాలిన్ బౌమాన్ బి. రవికిరణ్ లి ఆలంబన జనార్ధన్ డాక్టర్ మనోరంజన్ రెడ్డి సహృదయ ఫ్రెండ్స్ సొసైటీ బాలకృష్ణ పాల్గొనడం జరిగింది.

పది రోజులు

# క్షేత్రస్థాయిలో...

**జనసేన సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం...**

**63 మండలాల్లో సభ్యత్వ డ్రైవ్..**

**అనంతపురము అర్బన్ లోని 50 డివిజన్లలో ప్రత్యేక క్యాంపులు...**

**సభ్యత్వాల నమోదులో అనంతపురము అగ్రగామిగా నిలుపుదాం...**

**జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పది రోజులు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పనిచేసి సభ్యత్వాల నమోదులో అనంతపురము జిల్లాను అగ్రగామిగా నిలపాలని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి.సి.వరుణ్ పిలుపునిచ్చారు. గురువారం అనంతపురము జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ రీజనల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, అంకె ఈశ్వరయ్య, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, కాయగూరల లక్ష్మీపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన పార్టీకి ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో యువత జనసేన పార్టీలో స్వచ్ఛందంగా చేరే అవకాశం ఉందని నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అధినేత సిద్ధాంతాలను పార్టీ విధానాలను క్షేత్రస్థాయిలో వివరించి పెద్ద సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేయాలన్నారు. 18 నుండి 28వ తేదీ వరకు పది రోజులపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 63 మండలాల్లో సభ్యత్వం నమోదు డ్రైవ్ నిర్వహించాలన్నారు. అనంతపురము అర్బన్ నియోజకవర్గంలోని 50 డివిజన్లలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, జనసేన పార్టీ సభ్యత్వాల రెన్యువల్, నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములైన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని సూచించారు. ప్రభుత్వంలో ఉన్నందున కష్టపడిన వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. నామినేటెడ్ పోస్టులు ఒక్కటే కాదు మున్సిపల్, కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలు ఇలా ఎన్నో అవకాశాలు ఉంటాయని, చిత్తశుద్ధి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రూ.500 తో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఏడాది పాటు ప్రమాద జీవిత బీమా రూ. 5 లక్షలు, ప్రమాద బీమా రూ. 50వేల వరకు ఉంటుందని వివరించాలన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పట్ల ఆసక్తిగా ఉన్న వారిని క్రియాశీలక సభ్యులుగా చేర్చడమే ఇప్పుడు జనసైనికులుగా మన ముందు ఉన్న లక్ష్యం అని టీ.సీ.వరుణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపాధనంజయ్, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, ఆవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, రొల్ల భాస్కర్, కమటం వెంకటనారాయణ, హిమామ్ హుస్సేన్, కే ఎల్ ఎస్ చోటు, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, లాల్ స్వామి, రాజేష్ ఖన్నా, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల ప్రసాద్, కాశీం మరియు కార్యక్రమాల కమిటీ సభ్యులు ఎస్కేయూ రమణ, సంతోష్, మధు, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, మంజుల, విజయలక్ష్మి నాయకులు వెన్నెల కృష్ణ, చైతన్య కృష్ణ, బండమీదపల్లి గోపాల్, ఎం.వి. శ్రీనివాస్, దంపెట్ల శివ, హిద్ధా, సల్మాన్, రమణ, ప్రసాద్, గోవర్ధన్, విజయ్ రాయల్, చిన్న, నవీన్ కుమార్, నౌషద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత.. పిల్లల భవిత.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తోనే..

**పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించి మాసం పూర్తయిన సందర్భంగా బలిజ మహిళా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు...**

**కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న మహిళామణులు...**

**జనసేన సభ్యత్వ ఆవశ్యకతను వివరించిన చీఫ్ గెస్ట్ టిసి నీరజ**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల భద్రత.. పిల్లల భవిత... చిత్తశుద్ధి.. అంకితభావం కలిగిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని టిసి నీరజ పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పదవి బాధ్యతలు స్వీకరించి మాసం రోజులు పూర్తయిన సందర్భంగా గురువారం సాయంత్రం స్థానిక సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో బలిజ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గిరిజ కుమారి, కార్యదర్శి సుజాత, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కోశాధికారి శ్యామల దేవి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహిళా మణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గత దశాబ్ద కాలంగా పవన్ కళ్యాణ్ ఎన్ని కష్టాలు, అవమానాలు, అవరోధాలు, ఆరోపణలు ఎదురైన రాష్ట్ర ప్రజల కోసం వాటన్నిటిని భరించి జనసేన, టిడిపి, బిజెపి కూటమిగా ఏర్పడి ప్రభుత్వం నిర్మించే విధంగా చేసిన కృషిని మహిళలు కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన టిసి నీరజ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు సభ్యత్వ నమోదు గురించి అవగాహన కల్పించారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు.. జనసేన పార్టీ విధానాలకు ఆకర్షితులైన ప్రతి ఒక్కరు.. మరీ ముఖ్యంగా యువతులు, మహిళలు జనసేన పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని క్రియాశీలక సభ్యులుగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనసేన సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాద జీవిత బీమా రూ. 5 లక్షలు, ప్రమాద బీమా రూ. 50 వేలు ఆపత్కాలంలో పార్టీ తరపున పవన్ కళ్యాణ్ అందజేస్తారని పేర్కొన్నారు. బలమైన నిర్మాణం కలిగిన పార్టీగా జనసేన ను తీర్చిదిద్దాలంటే ప్రతి ఒక్కరు క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని టిసి నీరజ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ఇన్చార్జ్ వీసీ ఆచార్య సుదర్శన్ రావు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతిగా ఆచార్య సుదర్శన్ రావు నియమితులయ్యారు. గురువారం పుష్వవిద్యాలయాలకు ఇన్చార్జి ఉపకులపతులు నియమితులైన జాబితాలో ఆచార్య సుదర్శన్ రావు చోట సంపాదించుకున్నారు. జేఎన్టీయూఏ సివిల్ విభాగానికి చెందిన ఈయన గతంలో జేఎన్టీయూ రెక్టర్ గా , ఇంచార్జ్ వీసీ గా, ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ డైరెక్టర్గా పలు హెూదాల్లో పనిచేశారు. విశ్వవిద్యాలయం పట్ల అవగాహన కలిగిన ఆచార్య సుదర్శన్ రావు ఇంచార్జ్ వీసీ గా నియమితులు కావడం పట్ల విశ్వవిద్యాలయ బోధన బోధన బోధనేతర వర్గాలు వర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## ఎస్ కేయు ఇన్ఛార్జ్ వీసీగా ప్రొఫెసర్ అనిత



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యం ఇన్ఛార్జ్ వీసీగా ఎంబీఏ ప్రొఫెసర్ బీ.అనిత నియమితులయ్యారు. ఈమె గతంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోనే 8 ఏళ్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, మరో 8 ఏళ్లు అసోసియేట్ ప్రొఫెసర్గా, 14 ఏళ్లు ప్రొఫెసర్గా పని చేసిన అనుభవం ఉంది. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పై మంచి అవగాహన పట్టు కలిగిన ఆచార్య అనిత గాడి తప్పిన పాలనను తిరిగి గాడిలో పెడుతుంది అన్న ఆశాభావాన్ని పలువురు ఆచార్యులు, విద్యార్థులు బోధ నేతర సిబ్బంది వ్యక్తం చేస్తున్నారు.



# వైసిపి నుంచి జనసేనలోకి చేరికలు..

### జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ నినాదాలు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై.. అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టిసి వరుణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ పలువురు వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి చేరారు. గురువారం స్థానిక సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ దుర్గం జనసేన పార్టీ నాయకులు రాజేష్, నరసయ్య ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం కంబదూరు మండలానికి చెందిన వైసిపి నాయకులు, మద్దతుదారులు 30 మందికి పైగా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన అధ్యక్షులు టిసి వరుణ్, జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి లు వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తే ప్రజల హృదయాలతో పాటు అధినేత పవన్ కళ్యాణ్ హృదయంలో కూడా మీకు స్థానం ఉంటుందన్నారు. సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని టిసి వరుణ్ పిలుపునిచ్చారు. అనంతరం పవన్ కళ్యాణ్, టిసి వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నేతి బీమ రాయుడు, రాము గురుస్వామి, ఎం.నారాయణస్వామి, గండికోట గోవిందప్ప, చరణ్ రాజ్, నవీన్ కుమార్, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మండలల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత కుల ధ్రువీకరణ పత్రం పొందండి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండలంలో అన్ని కులాల వారు శాశ్విత కుల ధ్రువీకరణ పత్రం పొందేలా ప్రభుత్వం నూతనంగా చర్యలు చేపట్టిందని ఆర్డీవో భాగ్యరేఖ న్నారు. గురువారం తహ సిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ గతంలో మాదిరి కుటుంబంలో ఒక్కొ క్కరికి ఒక కుల ధ్రువీకరణ కాకుండా కుటుంబ యజమాని పేరిట, శాశ్వత కుల ధ్రువీకరణ పత్రం అందజేస్తారని చెప్పా రు. ఇందుకు సంబంధించి వీఆర్వోలు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అదేవిధంగా భూ సమస్యలు కూడా ప్రభు త్వం పరిష్కరి స్తుందని, ఈ ప్రాంతం లో నూతనంగా నిర్మాణాలు చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే, నాలుగు వరుసల రహదారి, రోడ్లకు సంబంధించి భూములు కోల్పోయిన నిర్వాసితులకు దాదాపు 80 శాతం నిధులు చెల్లించామని చెప్పారు. మిగిలిన 20 శాతం సాంకేతిక సమ స్యతో లేదా కుటుంబ సమస్యలతోనూ మిగిలి ఉన్నాయన్నారు. ప్రభుత్వం పారదర్శ కంగా అందరికీ పరిపాలన అందించడానికి తగిన సూచనలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఖాజాబీ, వీఆర్వోలు ఉన్నారు.

## సకాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ జరగాలి

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** మండల స్థాయిలోని గోడౌన్ ల ద్వారా చౌక దుకాణాలకు నిత్యవసర సరుకులు ఈనెల 30 లోగా కచ్చితంగా చేరాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరా అధికారులతో సమావేశం నిర్వహించి నిత్యవసర సరుకుల పంపిణీకి సంబంధించి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో తాను కూడా పర్యటించడం జరుగుతుందని, పౌరసరఫరాకు సంబంధించి లోటుపాట్లు లేకుండా బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. మండల గోదాముల్లో సరుకుల నాణ్యత పాటించాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, స్టాక్ పాయింట్ వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ నెలలో కూడా బియ్యానికి బదులుగా కార్డు దారులందరికీ1 కేజీ చొప్పున నాణ్యమైన జొన్నలు చౌక దుకాణాల ద్వారా పంపిణీ జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఆయా గోడౌన్లను సిఎస్డిటీలు కూడా తనిఖీలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా మండల కేంద్రంలో కందిపప్పు, రెండు రకాల బియ్యమును సబ్సిడీ ధరలతో అమ్మకాలు జరపనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీకృష్ణ రెడ్డి, పౌరసరఫరాల మేనేజర్ అశ్వత్థా నారాయణ నాయక్, సిఎస్ డిటి లు, ఇంచార్జ్ ఎంఎల్ఎస్ లు పాల్గొన్నారు.

# మాటలు కాదు.. చేతల్లోకి దిగిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### వైసీపీ హయాంలో అవినీతి పై జాయింట్ కలెక్టర్ తో విచారణ...

### పదేళ్లుగా ఉన్న ఎన్టీఆర్ మార్గ్ సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

### ఇవాళ జిల్లా కలెక్టర్ ను కలిసి పలు అంశాలపై ఫిర్యాదు

### కచ్చితంగా జేసీతో విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని హామీ

### అనంతపురం మున్సిపాల్టీపై అవినీతి ముద్రను తొలగిస్తామన్న దగ్గుపాటి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అధికారంలోకి వస్తే.. అది చేస్తాం ఇది చేస్తామనే మాటలు చాలా మంది చెబుతుంటారు.. కానీ చేతల్లో చూపించే వారు కొందరే ఉంటారు. ప్రస్తుతం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన నెలన్నర లోపే దీర్ఘకాలిక సమస్యలకు, అవినీతికి చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని కలిసి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా పదేళ్లుగా నగర ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఎన్టీఆర్ మార్గ్ స్థల వివాదానికి పరిష్కారం చూపే ప్రయత్నం చేశారు. కేవలం 50సెంట్ల భూమి విషయంలో పదేళ్లుగా రోడ్డు నిరుపయోగంగా మారిందని వివరించారు. ఇందుకు సంబంధించి పరిహారం ఇస్తే.. నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని చెప్పారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి.. త్వరలోనే పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వైసీపీ హయాంలో జరిగిన భూకబ్జాలు, అవినీతి గురించి కలెక్టర్ దృష్టికి కొన్ని అంశాలు తీసుకొచ్చారు. ముఖ్యంగా 7ఎకరాలు ఉండాల్సిన సెంట్రల్ పార్క్ స్థలం ఇప్పుడు మూడున్నర ఎకరాలు మాత్రమే ఉందని.. మిగిలిన భూమి అంతా వైసీపీ నాయకులు కబ్జా చేశారని.. వెంటనే ఆ ఆక్రమణలు తొలగించాలని కోరారు. అలాగే ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ లో వైసీపీ కార్పొరేటర్లు చేసిన ఆరోపణల మీద విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో డంపింగ్ యార్డులో చెత్త ప్యూరిఫికేషన్ కోసం 23కోట్ల రూపాయల అవినీతి, కోటి 60లక్షలతో కొన్న పని ముట్లు వివాదం, 80లక్షలతో కొనుగోలు చేసి వర్టికల్ ట్రీస్ అవినీతి, అవెన్యూ ప్లాంటేషన్ బిల్లులు, అక్రమంగా వసూళ్లు చేస్తున్న గుత్తలు, అశోక్ నగర్ బ్రిడ్జి ఎత్తు తగ్గించిన అంశాల గురించి కలెక్టర్ కు వివరించారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ చేయించాలని ఆయన కోరారు. దీనిపై కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారు. జాయింట్ కలెక్టర్ చేత సమగ్రంగా విచారణ చేయించి.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ గత వైసీపీ పాలన లో జరిగిన అవినీతి లెక్కలన్నీ బయటకు తీస్తామన్నారు. అనంతపురం మున్సిపాల్టీ పేరు చెబితే.. అవినీతి అనే పదం ముందుగా వినిపిస్తోందని.. ఈ మచ్చ తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో ఎన్టీఆర్ మార్గ్ లో వాహనాల రాకపోకలు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుదేశం బిసి సంఘ రాష్ట్ర నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకుడు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో భూ దందాలు, సహజ వనరుల దోపిడీ

### ఎమ్మెల్యే పల్లె సింధూర



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు కూటమి ప్రభుత్వం శ్వేత పత్రాలను విడుదల చేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రెస్ నోట్ ను విడుదల చేశారు.శ్వేత పత్రాలను చూస్తుంటే రాష్ట్రాన్ని వైసిపి నాయకులు ఎంతగా దోచుకున్నారో అన్నది తెలిసి ఆశ్చర్యమేస్తుందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమనలు జరిగాయని, వాటి విలువ సుమారు 3500 కోట్లని, ఇళ్ల పట్టాల పేరుతో 10,000 ఎకరాలు, ఇసుక దందాతో 9750 కోట్లు దోచుకున్నారన్నారు. పేదల భూములను లాక్కోవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవోను చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేశారన్నారు. ఇళ్ల పట్టాల విషయంలోను వైసీపీ నాయకులు చేతివాటాన్ని చూపించారని, రైతుల దగ్గర్నుంచి భూములను తక్కువ రేటుతో కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి అమ్మిన వైసీపీ నేతల బాగోతాన్ని సాక్షదారులతో ప్రభుత్వం శ్వేతపత్రంలో పొందుపరచడం జరిగిందన్నారు. వైసీపీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములు ఏళ్లకు ఏళ్లు తక్కువ ధరలకే లీజు తీసుకున్నారని, కొండలను గుట్టలను సైతం వైసిపి నాయకులు వీడవలేదని, తప్పుడు పత్రాలతో వాటిని ఆక్రమించుకున్నారన్నారు. వైసీపీ నాయకుల జేబులు నింపుకోవడానికి తీసుకొచ్చిన ఇసుక విధానం వల్ల భవన నిర్మాణరంగం కుదేలైందని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు లో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదల్లేదన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వడ్డీ పేట ప్రాథమిక పాఠశాలలో సుమారు 130 మంది విద్యార్థులకు గురువారం తెలుగుదేశం పార్టీ మండల మైనార్టీ నాయకులు రియాజ్ భాష, సలీమా దంపతులు విద్యార్థు లకు నోటి పుస్త కాలు, పలకలు, పెన్సిల్లు ఇతర విద్యాసామాగ్రి అందజేశారు. అనం తరం విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అరటి పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ స్ఫూర్తి.. ఆదే శాలతో తన వంతు సామాజిక బాధ్యతగా విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించినట్లు రియాజ్ తెలిపారు. ఎంఈఓ రమణప్ప, ఉపాధ్యాయులు దాతను సన్మానిం చారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యా యులు నరసింహుడు, వెంకట నాయుడు, రామాంజనేయులు, అల్లిపీరా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్న శాంతి ఆనంద పాఠశాలలో గురువారం ఎంఈఓ రమణప్ప విద్యార్థులకు ఏకరూప దుస్తు లు అందజేశారు. ప్రస్తుత సమాజంలో చదువుకోనడం ఆర్థిక భారంగా మారిన పరిస్థితుల లో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తూ వారికి అవసర మైన పాఠ్య, నోటిపుస్తకాలు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందిస్తు న్న శాంతి ఆనంద భవిష్యత్తులో మరిన్ని సేవలందించాలని రమణ ప్ప ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సొసైటీ అధ్యక్షులు చంద్ర మోహన్, ప్రధానోపా ధ్యాయులు రాజశేఖర్ పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోండి : ఏపీవో మరియమ్మ

**తనకల్లు, మేజర్ న్యూస్ :** జిల్లా నీటి యాజ మాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు 2024- 25 సంవత్సరమునకు సంబంధించిన మహా త్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మెట్ట భూములలో పండ్ల, పూల తోటలను పెంపకానికి రైతులు దరఖాస్తు చేసుకోవా లని ఏపీవో మరియ మ్మ తెలిపారు. మండలం లోని చిన్న సన్న కారు రైతులు 100 శాతం సబ్సిడీతో అర్హులైన వారందరికీ ఇవ్వడం జరుగుతుం దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఏపీఓ పేర్కొ న్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మండలంలోని చిన్న చిన్న కారు రైతులు మామిడి , నిమ్మ, జామ, సపోట, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, నేరేడు,చింత, డ్రాగన్ ఫ్రూట్స్, గులాబీ,మల్లె లాంటి తోటలు పెంపక ముదారులకు దరఖా స్తు చేసుకొనుటకు 5 ఎకరాల లోపు మెట్ట పొలము ఉండడం తోపాటు ఉపాధి హామీ జాబు కార్డు, ఆధార్ కార్డ్ పట్టాదారు పాస్ బుక్కు, వన్ బి తదితర ఒరిజినల్ సర్టిఫికెట్ లు చిన్న సన్నకారు సర్టిఫికెట్ , అప్లికేషన్ ఫారం తో ఫీల్డ్ అసిస్టెంట్, ఎంపీడీవో ఆఫీసు నందు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. మండల రైతులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీలో కోరారు.

# మోటార్ వాహన చట్టమును బాధ్యతగా తీసుకోవాలి

**- సీనియర్ సివిల్ జడ్జ్ గీత వాణి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మోటార్ వాహన చట్టమును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ గీతా వాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు ఆదేశాల మేరకు మోటార్ వాహన చట్టం మాసోత్సవాల సందర్భంగా కోర్టు నుండి పట్టణంలోని పలు కూడలిలో జడ్జీలతోపాటు న్యాయవాదులు, పోలీసులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జీలు మాట్లాడుతూ టూ వీలర్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా ఫోర్ వీలర్స్ లో ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. ఇలా చేయడం వల్ల అనుకోకుండా ఏవేని ప్రమాదాలు జరిగితే తలకు దెబ్బ తగలకుండా రక్షణగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సెల్ ఫోన్ తో మాట్లాడి డ్రైవ్ చేయడం, మద్యం తాగి డ్రై చేయడం లాంటి పనులు చట్టరీత్యా నేరమని, అలా చేసిన ఎడల వాహనం నడిపేటప్పుడు ప్రమాదాలు జరిగి చనిపోయే అవకాశాలు కూడా ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు నడిపేందుకు అనుమతి ఇవ్వరాదని, అలా ఇచ్చినచో ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలియని మైనర్లు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. నేడు జరిమాణాలు అత్యధిక మొత్తములో ఉన్నాయని, కావున నియమ నిబంధనలు తప్పక పాటించాలని, అప్పుడే ప్రాణాలు పదిలంగా ఉంటాయని తెలిపారు. ఈ మోటార్ వాహన చట్టం యొక్క అమలు తోపాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు జూలై నెల అంతా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి గోపికృష్ణ, కోశాధికారి అబ్దుల్ తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పోలీసులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించిన మంత్రి సత్య కుమార్

**-హర్షం వ్యక్తం చేసిన రైతులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** తాడిమర్రి మండలం పెద్ద చిగుళ్ల రేవు గ్రామంలో రైతులు కర్రలతో విద్యుత్ తీగలు ఏర్పాటు చేసుకున్నారన్న సమస్యను తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విద్యుత్ అధికారులతో మాట్లాడి కర్రల స్థానంలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. రైతులు తమ తోటల్లో విద్యుత్ కనెక్షన్ కోసం ఇలా కర్రలపై విద్యుత్ తీగలను అమర్చుకొనడంతో అవి చేతికందేంత తక్కువ ఎత్తులో ఉంటూ ప్రమాదకరంగా మారాయి, వర్షాకాలం కావడంతో గాలివానకు కట్టెలు విరిగిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున రైతులు ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి సత్య కుమార్ గారు ట్రాన్స్కో ఏడి సుబ్రహ్మణ్యం మరియు ఎస్ ఈ కి చెప్పి వెంటనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించాల్సిందిగా ఆదేశించారు. దీంతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మంత్రి ఆదేశాల మేరకు హుటాహుటిన పిసిరేవు గ్రామానికి చేరుకొని కర్రలను తొలగించి వాటి స్థానంలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి రైతుల సమస్య తీర్చారు. తమ సమస్య తెలిపిన కొన్ని గంటల్లోనే మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి పరిష్కరించినందుకుగాను రైతులు సత్య కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# టీచ్ టూల్ పై శిక్షణ కార్యక్రమం - డీఈవో మీనాక్షి దేవి




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎల్ సికె పురం పురపాలక ఉన్నత పాఠశాలలో టీచ్ టూర్ అనే శిక్షణా కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈవో మీనాక్షి దేవి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ టీచ్ టూల్ అనే శిక్షణా కార్యక్రమం ఈనెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు 9 రోజులు పాటు నిర్వహించబడును అని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి, రామగిరి, కనగానపల్లి, చెన్నై కొత్తపల్లి లో ఉన్న ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గురించి పలు విషయాలను సూచన లను తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యాశాఖ ఆదేశాల మేరకు తరగతి గదిలో అబ్జర్వేషన్ అనే కార్యక్రమం ద్వారా వారికి కేటాయించిన పాఠశాలల్లో క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ చేసి సదరు రిపోర్టును విద్యాశాఖకు పంపాలని వారు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కూడా విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ రాంప్రసాద్, సుమన, సుధాకర్, జగదీష్, నాగభూషణం, వెంకటరాముడు, వెంకటరమణ, వెంకటాచలం, కార్యక్రమ నిర్వహణ అధికారి అబ్దుల్ మాలిక్, ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన జనసేన పార్టీ సభ్యత్వ కార్యక్రమం

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జనసేన పార్టీ నూతన కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ మహాయజ్ఞ కార్యక్రమాన్ని వారి సభ్యత్వంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ దిగ్విజయం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ క్రియాశీలక సభ్యులుగా భాగస్వాములై మిగిలిన వారితో కూడా సభ్యత్వ నమోదు చేయించాలని తెలిపారు. క్రీయా శీలక వాలంటీర్స్ ఈ సభ్యత్వ కార్యక్రమంలో చురుకుగా పనిచేయాలని తెలిపారు. ఈ సభ్యత్వం చేయించుకోవడం వలన ఐదు లక్షల రూపాయల ప్రమాద జీవిత బీమా సౌకర్యంతో పాటు 50 వేల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువు మరువ

# మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయండి

**-అధికారులకు మంత్రి సవితమ్మ ఆదేశం**



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం కొగిర చెరువు, మరియు పెడకోడిపల్లి చెరువు మరువలను బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి వర్యులు సవితమ్మ పరిశీలించరాఉ. ఈ సందర్భంగా మరు వలు పెద్ద ఎత్తున డ్యామేజీ ఉండటాన్ని గమనించిన మంత్రి సవితమ్మ వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, ఈ చిన్నప్పయ్య, చంద్రమౌళి, ఇరిగేషన్ అధికారులు, ఎస్సి విశ్వనాథ్, లక్ష్మీనారాయణ, ప్రసన్న కుమార్, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీకళాశాలలో "ఏక్ పేడ్ మాకేనామ్" కార్యక్రమం



**ధర్మవరం మేజర్ న్యూస్ :** పట్టణంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి గోపాలానాయక్ ఆధ్వర్యంలో ప్రదానమంత్రి పిలుపు మేరకు ఏక్ పేడ్ మా కేనామ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్రెడ్డి తెలిపారు. ఈ మేరకు కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని 50 రావి, టేకు, సీతాఫలం, చింతా, నేరేడు, జామ, వేప మొక్కలను నాటారు. నాటిన మొక్కలను పరిరక్షిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు త్రివేణి, షమీవుల్లా, చిట్టెమ్మ, కిరణ్ కుమార్, భువనేశ్వరి, పుష్పవతి, సరస్వతి,చ హైమావతి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-హాస్టల్ పరిసరాలలో శుభ్రంగా ఉంచాలి - వైద్యాధికారిని శృతి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వైద్యాధికారిని డాక్టర్ శృతి తెలిపారు. గురువారం గోరంట్ల బాలుర హాస్టల్లో వైద్యాధికారి డా ఎంకె శృతి హాస్టల్ ను పరిశీలించారు. అలాగే వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డెంగ్యూ మలేరియా అతిసార తదితరు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సలహాలు, సూచనలు చేశారు. అలాగే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ టీవీ రమణ, భాగ్యలక్ష్మి, వి చైత్ర, సివి భాస్కర్, ఎంఫా సుశీల, అనితలక్ష్మి. బి ప్రత్యూష, ఎంఎల్హెచ్పి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు విధుల బహిష్కరణ



**ధర్మవరం మేజర్ న్యూస్** న్యాయవాదుల డిమాండ్ల సాధనలో భాగంగా మూ డు రోజుల పాటు కోర్టు విధులను బహిష్క రిస్తున్న ట్టు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు క్రిష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక కోర్టు ఆవర ణంలోని బార్అ సోషి యేషన్ చాంబర్లో న్యాయ వాదులతో సమావేశం ఆయన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. న్యాయవాదుల సర్టిపికెట్ ఆప్ ప్రాక్టీస్(సీఓపీ) మంజూరు కోసం రూపొందించిన నిబంధనలను సరికాదన్నారు. బార్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్దంగా న్యాయవాదుల మనోభావాలను భంగం వాటిల్లేలా వ్యవహరిస్తుందన్నారు. సీఓపీ నిబంధనలను 2024లో బార్ కౌన్సిల్ తీసుకున్ననిర్ణయాలు న్యాయవాదులకు ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. రెన్యూవల్ చేసుకోవడానికి దరఖాస్తు రుసుం రూ.500 పెంచడంసరికాదన్నారు. ఈ సమావేశంలో బార్ అసోషియేషన్ కార్యదర్శి గోపీక్రిష్ణ, కోశాధికారి అబ్దుల్సాబ్, ఉపాధ్యక్షుడుకరీం, న్యాయవాదులు పాల్గొన్నారు.

## విదేశీ భక్తుల ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



**నల్లమాడ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కుటాలపల్లి ప్రాథమిక పాఠశాలలోనూ గ్రామం లో దక్షిణ ఆఫ్రికా కు చెందిన సాయిబాబా భక్తులు గురువారం గ్రామాన్ని సందర్శించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమా రు 300 మంది దాకా భోజన సదుపాయ కార్యక్రమాన్ని వినియోగించుకున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా ప్రాథమిక పాఠశా లోని విద్యా ర్థులకు నెల్సన్, కిమేల్ వీరు విద్యార్థుల కు బాబా ప్రాముఖ్యతను వివరించి, తాము ఎక్కడో పుట్టి ఈ ప్రాం తానికి వచ్చిఇక్కడ విద్యార్థులకుగ్రామస్తులకుభోజనం ఏర్పాటు చేయడం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు. బాబా స్ఫూర్తితోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు చాంప్లా నాయక్ , గ్రామస్తులు సత్యసాయి భక్తులు ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

### గృహ నిర్మాణం చేసుకునే వారు మాత్రమే

## ఇసుక తరలించుకోవచ్చు

### ఎస్సై రమేష్ బాబు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ విధానం అమాలు లోకి రావడం జరిగింది. అందులో భాగంగానే నల్లమాడ మండలంలో ఇసుక తరలిం చు కునేవారు ప్రభుత్వ పక్కా గృహాలు గృహ నిర్మాణాలు చేసుకునే వారికి మాత్రమే ఇసుక తరలించుకునే అవకా శం ఉందని ఎవరైనా ఇతరులు నిలువ చేసుకొని కానీ ఇతర ప్రయోజనాలకు కానీ ప్రభుత్వ అధికారులు అనుమతి తప్పనిసరి ఎస్ఐ రమేష్ బాబు అన్నారు. ఈ విషయా న్ని మండల ప్రజలు గుర్తించాలని ఎస్సై తెలిపారు. అలా కాకుండా ప్రభుత్వ నిబంధనలు పాటిం చకుండా ఇసుక తరలి స్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని అలాంటి వారిపై కేసులు నమోదు, జరిమానాలు విధిస్తా మన్నారు. మొదటి దప ట్రాక్టర్ గాని టిప్పర్ వ్యాపారం చేసుకునేవారు తర లిస్తే 50 వేల రూపా యలు జరిమానా విధించడం జరుగు తుందన్నారు. రెండవ సారి పట్టుబడితే లక్ష రూపాయలు దాకా జరిమాను విధించి కేసు నమోదు చేస్తామన్నారు. ఈ విషయాలను ప్రజలు గుర్తించాలని కోరారు.

## జర్నలిస్టులపై, విజయ్‌సాయిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన వర్కింగ్ జర్నలిస్టులు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** మీడియా ప్రతినిధులపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, జర్నలిస్టుల కు క్షమాపణ చెప్పాలని కోరుతూ మహాజన జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లం రాజు ఆధ్వర్యంలో గురువారం పట్టణం లోని ఆర్అండ్‌బి బంగ్లా వద్ద కదిరి పట్టణ వర్కింగ్ జర్నలిస్టులు నిరసన కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ సందర్భంగా మహాజన జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్య క్షుడు ఎల్లంరాజు మాట్లాడుతూ ఎంపీ విజయ్ సాయి రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, పై వస్తున్న ఆరోపణ వ్యవహారం గురించి, పాత్రికేయ సమావే శంలో విజయసాయి రెడ్డి ని ప్రశ్నించిన మీడియా ప్రతినిధు లను ఏరా పోరా, అంటూ మాట్లాడి మీడియా ప్రతినిధులను అవమాన పరిచా రన్నారు. బాధ్యత గల పదవిలో ఉండి సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడిన తీరు సరైనది కాదని, బే షరతుగా, మీడియా ప్రతినిధులకు క్షమా పణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మంలో కదిరి పట్టణ వర్కింగ్ జర్నలిస్టులు అమృతరాజ్, సోమ శేఖర్, హరి యాదవ్, రాము, చలపతి, మాధవ్, హరి, సునీల్, ఫారుక్, సాదిక్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక వాలంటీర్ల ద్వారా సభ్యత్వ నమోదు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పార్టీ క్రియాశీలక సభ్యత్వం క్రియాశీలక వాలంటీర్ల ద్వారా చేయించడం జరుగుతుందని పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి లో మండలాలలోని నాయకులతో కలిసి ఆయన సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు క్రియాశీలక వాలంటీర్ల ద్వారా సభ్యత్వ నమోదు చేయించుకోవాలన్నారు. 500 రూపాయల క్రియాశీలక సభ్యత్వంతో దాదాపు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఐటీ వింగ్ ఇన్చార్జ్ మానుగుంట విష్ణువర్ధన్, కొత్తచెరువు మండల నాయకులు నాగేంద్ర ప్రసాద్, నల్లమడ మండల కన్వీనర్ మహేష్, ఉపాధ్యక్షులు పూల గోవర్ధన్, సల్మాన్, పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రాము, ఓడిసి మండల ప్రధాన కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### హెల్మెట్ వాడకంపై

## అవగాహన ర్యాలీ

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం ద్వారా రక్షణ కవచంలా దోహదపడుతుందని జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పేర్కొన్నారు.గురువారం పుట్టపర్తిలో మండల న్యాయ సేవాధికార సమితి ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగపు విలువను తెలియజెపుతూ ర్యాలీ నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ నేతృత్వంలో చేపట్టిన ర్యాలీ లో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.కోర్టు ప్రాంగణం నుండి గణేష్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ వినియోగం,దాని ప్రాముఖ్యతను వివరించి ప్రజలను చైతన్యపరిచారు. జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం మూలం గా ప్రమాదబారిన బడి అనేకమంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రయాణ సమయం లో హెల్మెట్ వాహనదా రులకు రక్షణ కవచంగా దోహదం కలిగిస్తుందని వివరించారు. ఇటీవల ప్రయాణాలలో రోడ్డు సేఫ్టీ పాటించకపోవ డంతో అనేకమంది మృతిచెందుతున్నారని, ఇలాంటివి ఆయా కుటుం బాలకు తీరని వ్యధకు గురిచేస్తోందని పేర్కొన్నారు. అతివేగం,రోడ్డు సూచికల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రయాణం సాగిస్తున్న తీరుతో మరణాల సంఖ్య రోజు రోజుకు అధికమవుతోందన్నారు. లక్షలాది రూపాయలు



వెచ్చించి ద్విచక్రవాహనాలు కొనే యజమానులు హెల్మెట్ కొనుగోలు పట్ల ఆసక్తి చూపకపోవడం విచారకరమని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం మూలంగా ప్రమాదము వాటిల్లినా ప్రాణాపాయం నుండి బయట పడేవకాశం మెండుగా వుంటుంద న్నారు. ప్రమాదంలో కుటుంబపెద్దను కాని చేతికొచ్చిన సంతతిని కోల్పోవ డం ద్వారా కుటుంబాలు చిక్కిశల్యమవుతున్నాయని వివరిం చారు. వీటన్నింటికీ శాశ్వత పరిష్కారంగా రోడ్డు భద్రతను పాటిస్తూ హెల్మెట్ ధరించడం ఒక్కటే హేతువనే ప్రాధాన్యతను నొక్కిచెప్పారు. పట్టణ ప్రజలు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమం లో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు రాజేంద్రప్ర సాద్ రెడ్డి, నిడిమామిడి శ్రీనివాస్,లెక్కల యదుభూషన్, లక్ష్మీనారాయణ, ప్రసాద్ ఇందిరా, నాగేంద్ర, చల్లాశేఖర్, జానకంపల్లి శ్రీనివాసులు, మౌనిక, కోర్టు సూపరింటెంట్ బాలాజీ నాయక్. సివిల్ క్లర్క్ మంజునాథ్, ఏంఎల్ఓ లక్ష్మా నాయక్ లు పాల్గొన్నారు.



### రైతులను ఆదుకోవాలని

## సచివాలయాల్లో వినతులు

**కదిరి, మేజర్ న్యూస్:** గత ఏడాది కర్రీలో వర్షాభావ పరిస్థితు లతో రైతులు తీవ్రంగా నష్టపోయారు, 32 మండలాల్లో 1.85, 500 హెక్టార్లలో ఇలాంటి పంటలు సాగు చేయలేదు. కరువు కారణంగా పంటలు దెబ్బతిని రైతులు రైతులు ప్రదేశం నష్టపోయారు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లా సుబ్బారెడ్డి ఇతర నాయకులు వినతి పత్రాలను సచివాల యాల అధికారులకు అందజేశారు. గడచిన రెండు సంవత్సరాలలో పంట బీమా పరిహారాన్ని రైతుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేసింది. అయితే 2023 ఖరీఫ్ సంబం ధించి పంట నష్టపో యిన రైతులకు పంటల భీమా నేటికీ చెల్లించ లేదన్నారు వెంటనే రైతులకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన అన్నదాత సుఖీభవ హామీని వెంటనే అమలు చేయా లన్నారు. అలాగే విద్యుత్ మోటర్లు పెట్టేయండి తీసుకువచ్చిన జీవో నెంబర్ 22ను రద్దు చేయాలని వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగిం చాలని డిమాండ్ చేశారు.. వినతి పత్రాలు అందజేసిన వారిలో నాయకులు ఇలియాజ్ ,నారాయణ, నరసింహులు, అబ్దుల్ రావుఫ్, నాగమణి, కుళాయి రెడ్డి , రాజగోపాల్ నరసింహులు, నాగమణి, సులోచన ఇతర నాయకులు పాల్గొన్నారు.

### మీడియా పై విజయసాయిరెడ్డి

## అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండల కేంద్రంలో గురువారం ఎలక్ట్రాన్, అండ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. అనుచిత వ్యాఖ్యలు అనిపిస్తూ ఎంపీపై చర్యలు చేపట్టాలని వినతి పత్రాన్ని సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, సమా జానికి మూల స్తంభ మైన మీడియా పట్ల, అగౌరవంగా మాట్లాడిన విజయ సాయిరెడ్డిని అరెస్ట్ చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయన మీడి యాకు క్షమాపణ చెప్పాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరా వృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీడి యా బృందం, షాజ హాన్, చంద్రశేఖర్ రెడ్డి, భుజంగరావు, రంగ ప్ప, ఫిరోజ్, మౌలా, రంగారెడ్డి, రమణప్ప, ఆనంద్, శంకర్, చంద్ర, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధా కర, సిఐటియు నాయ కులు శ్రీరాములు, ఆర్ సి పి నాయకులు, మున్నా, రామచంద్ర, తోపాటు పలువురు మీడియా సభ్యులు ఉన్నారు.

## 23 నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీవో

**అమడగూరు, మేజర్ న్యూస్ :** ఆధార్ నమోదు కోసం ఈనెల 23 నుంచి 27 వరకు మండలంలో అన్ని గ్రామ సచివా లయాలలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి గురు వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభు త్వం ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరి చేయడంతో అయితే ఇప్పటి వరకు ఆధార్ నమోదు చేయించు కొని వారి కోసం ఆధార ప్రత్యేక శిబిరాలు మండలంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అవసరాన్ని బట్టి కళా శాలలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో కూడా ఆధార ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ప్రధానంగా 0-5 సంవ త్సరాల చిన్నారులకు కొత్తగా ఆధార్ నమోదు చేసేందుకు ఈ ప్రత్యేక శిబిరాలు ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరు హాజరై తగిన సమ యంలో పూర్తి చేయా లని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. మండల వ్యాప్తంగా ఈనెల 23 నుంచి 27 వరకు అన్ని గ్రామ సచివాల యాలలో ఆధార్ ప్రత్యే క శిబిరాలు గ్రామాల వారిగా నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 23న పూలకుంట్లపల్లి , 24న తుమ్మల, 25న జెకేపల్లి, 26న మహమ్మదాబాద్, 27న చిన్నగానపల్లి గ్రామ పంచాయతీలోని ఆయా పాఠశాలలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహి స్తామన్నారు. ఈ శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

### మొక్కజొన్న వేరుశనగ

## పంటల పరిశీలన

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజక వర్గ ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. జాన్సన్ ,శాస్త్రవేత్త, రామ సుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారిని సుమతి ఆధ్వర్యంలో గురు వారం మండలంలోని బాపనకుం,ట వంకర కుంట గ్రామాలను సందర్శించి, రైతుల సాగే చేసిన వేరుశనగ మొక్కజొన్న పంటలు పరిశీలించారు. రైతుల వేసుకున్న వేరుశనగ పంట ప్రస్తుతం 30 రోజుల నుంచి 60 రోజుల వరకు కాల వ్యవధిని, వీటికి వివిధ రకాల వ్యాధుల నివారణ అధిక దిగుబడి వివరాలను తెలియజేయడం జరిగింది. వేరుశనగ పంటకు ఊడదశలో 200 కిలోల జిప్సం ఎకరానికి వాడవలెను వేరుశనగ శనగ పచ్చ పురుగు ఆశించడం అయనదని నివార ణకు హసిపేట్ 1.5 గ్రా లేదా క్లోరోపైరిఫాస్ 2.5 ఏం ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న పంట ప్రస్తుతం 30 నుంచి 60 రోజులు పంట ఉన్నది దీనికి పై పాటుగా విత్తిన 20- 25 రోజులు మధ్య 50 కిలోల యూరియా 45-50 రోజుల మధ్య 50 కిలోల యూరియా 60 -65 రోజుల మధ్య 50 కిలోల యూరియా వాడాలని సూచిం చారు. కత్తెర పురుగు నివారణకు ఇమా మెక్టిన్ బెంజేట్ 0.3 గ్రామ్స్ లేదా కోరాజిన్ 0.3 గ్రామ్స్ లీటర్ నీటికి పిచికారి చేయ వలెనువివరించారు. ఈ కార్యక్రమం లోగ్రామా గ్రామాల రైతులు అగ్రికల్చర్ అసిస్టెంట్లు లు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలా సహకరించండి

## - వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్





**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వ హయాంలో చేసిన అనేక తప్పుల వల్ల అప్పుల పాలు అయిందని వాటిని చక్కదిద్దలంటే మీరు సహకరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ గారు రాష్ట్రాభివృద్ధి కోసం గురువారం పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయనజౌళి శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్, అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలను కలిశారు.

ధర్మవరం, వెంకటగిరి, మంగళగిరి ఈ మూడు ప్రదేశాల ప్రత్యేకతలను జౌళి శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ కు వివరించారు. రాష్ట్రంలో చేనేత వస్త్రాల ఉత్పత్తులు పెంచేందుకు చేయూత నివ్వాలని, ధర్మవరంలో సిల్క్ పార్క్, మంగళగిరి లో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరారు. సత్య కుమార్ ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించి త్వరలో అమరావతికి వచ్చి అన్ని అంశాలపై చర్చిస్తామని గిరిరాజ్ సింగ్ హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నట్లు సత్యకుమార్ వెల్లడించారు.

కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను కలసి గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, పర్యావరణ ఉల్లంఘనలు జరిగాయని ఆ వివరాలు భూపేంద్ర యాదవ్ కి సత్య కుమార్ అందజేశారు. విశాఖపట్నం రుషి కొండ పై పర్యావరణ ఉల్లంఘన చేయడమే కాకుండా వందల కోట్లు ఖర్చు పెట్టి ఒక కుటుంబం కోసం ప్యాలెస్ కట్టారని, ఆ విషయాన్ని తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అమరావతి సహా, రాష్ట్రంలో కీలకమైన ప్రాజక్టులకు పర్యావరణ అనుమతులు మంజూరులో జాప్యం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రుషికొండ వ్యవహారం తన దృష్టికి వచ్చినట్లు భూపేంద్ర యాదవ్ చెప్పారని సత్య కుమార్ వెల్లడించారు.

కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీను కూడా కలసి గత ఐదేళ్ళలో రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. అమరావతికి అనుసంధానం అయ్యే జాతీయ రహదారుల అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని , నిధులు విడుదల చేసే అవకాశాలను పరిశీలించాలని సత్య కుమార్ కోరారు. గత ఐదేళ్ల కాలంలో కేంద్రం విడుదల చేసిన నిధులు పక్కదారి పట్టించడంపై గడ్కరీకి వివరాలు అందించారు. తన నియోజకవర్గ కేంద్రం ధర్మవరం నుంచి బెంగళూరుకు జాతీయ రహదారి అనుసంధానానికి అనుమతులు ఇచ్చినందుకు నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

కేంద్ర మంత్రులతో పాటు పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ సహా పలువురు పార్టీ పెద్దలతో కూడా సత్య కుమార్ యాదవ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, నెల రోజుల ప్రభుత్వ పనితీరు, సంక్షేమ కార్యక్రమాలు, హామీల అమలు వివరాలను పార్టీ పెద్దలకు ఆయన వివరించారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# క్షేత్రస్థాయిలో గట్టి నిఘా చర్యలు చేపట్టాలి : కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా చర్యలు చేపట్టి నాటుసారా, మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించడానికి ఎక్సైజ్,సెబ్ శాఖ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్. చేతన్ ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు, సెబ్ పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ విష్ణు, ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవయ్య, విద్యుత్ శాఖా అధికారి మోసెస్, శివ శంకర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సరిహద్దుల చెక్ పోస్టులలో కట్టుదిట్టమైన నిఘాను పెంచి అక్రమ మద్యం, గంజాయి, నాటు సారాను అరికట్టాలని, విస్తృతంగా దాడులు జరిపి కేసులను నమోదు చేయాలని, పనితీరు మెరుగు పరచుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన విద్యుత్తును రైతులకు సరఫరా చేయాలని,అర్హులైన ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్లు విద్యుత్ అందజేస్తున్నారా అని ఆరా తీశారు. నిర్మాణంలో ఉన్న సబ్ స్టేషన్ల ను త్వరితగతిని పూర్తి చేయాలని ఆదేశించారు. పంట పొలాల పంపు సెట్లు కొరకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి విద్యుత్ కనెక్షన్లు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. ఎన్పి కుంట మండలంలో సౌర విద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ పై సంబంధిత అధికారుల ద్వారా ఆరా తీశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు భూపతి, గంగాధర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర, మడకశిర టౌన్,
మడకశిర రూరల్, అమరాపురం, అగళి,
గుడిబండ


# నారాయణపురం పంచాయతీని కార్పొరేషన్‌లో విలీనం చేస్తాం

-స్మార్ట్ సిటీలో భాగంగా ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

-జగన్ రెడ్డి రాష్ట్రాన్ని కోలుకోలేకుండా చేసి పోయాడు

-ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు

-ఘనంగా పీర్ల మకాన్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న ఎంపీ అంబికా, జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** నారాయణపురం పంచాయతీని.. అనంతపురం కార్పొరేషన్ లో విలీనం చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నారాయణపురం పంచాయతీలోని ఎఎస్ఆర్ నగర్ లో జరిగిన పీర్ల మకాన్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా అధ్యక్షుడు టి.సి. వరుణ్ ఇతర ముఖ్యనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎమ్మెల్యే, ఎంపీ, వరుణ్ కు ఘన స్వాగతం పలికారు. వారిని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నారాయణపురం చరిత్రలో ఎప్పుడూ లేనంత మెజార్టీ తనకు ఇచ్చారని.. మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనన్నారు. ఖచ్చితంగా ఈ పంచాయతీలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని.. వాటిని కచ్చితంగా పరిష్కరిస్తానన్నారు. ఇప్పటికే రోడ్ల నిర్మాణాలకు ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. అయితే గత ఐదేళ్లలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేసి పోయాడని.. దీని నుంచి బయటపడేందుకు చాలా సమయం పడుతుందన్నారు. అయినప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధిలో రాజీలేదన్నారు. నారాయణపురాన్ని అనంతపురం కార్పొరేషన్ పరిధిలోకి తీసుకుని రావాలనుకుంటున్నామని దగ్గుపాటి అన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నారాయణపురం అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు దండు శ్రీనివాసులు, జనసేన నాయకులు ఈశ్వర్, వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి, బళ్లారి అనిల్, నాయకులు బళ్లారి సుధాకర్, రాయచూరు వెంకటేష్, మునీంద్ర, వెంకటరాముడు, జయప్రకాష్ యాదవ్, వడ్డే హరికుమార్, వెంకటలక్ష్మి, వరాలమ్మ, రామచంద్ర, తిరుపతయ్య, ఈశ్వరయ్య, రమణ, దండు జగన్, గణేష్, తెలుగుదేశం,జనసేన నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.



# చట్టవ్యతిరేక కార్యకలాపాలను నివారించాలి

-నూతన ఎస్పీ వి.రత్న



**ధర్మవరం మేజర్ న్యూస్ :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలను పూర్తీగా నివారించాలని నూతన ఎస్పీ వి.రత్న ఆదేశించారు.. సత్యసాయిజిల్లా నూతన ఎస్పీపగా బాధ్యతలు చేపట్టిన తరువాత గురువారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిసెప్షన్కౌంటర్, లాకప్డులు, పట్టుబడిన ద్విచక్రవాహనాలు పరిశీలించారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియం త్రణ చేయడంలో స్థానిక సమస్యలు, సవాళ్లను గురించి స్థానిక పోలీసు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి అటువంటి నేరాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్ల్పై ప్రత్యేక నిఘా పెట్టాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డుప్రమాదాల కోసం చర్యలు చేపట్టాలన్నారు. ధర్మవరంలోఏర్పాటుచేసిన సీసీ కెమరాలు ఎన్ని పనిచేస్తున్నాయి, వాటి వివరాలను ఆరాతీశారు. ఎస్పీ వెంట సీఐ సుబ్రమణ్యం ఉన్నారు.

## మాంగల్య షాపును
# మూసేంత వరకు మా పోరాటాలు ఆగవు

-మాంగల్య షాపు వద్దకు పోనీకుండా
ర్యాలీని బస్టాండ్ లోనే ఆపివేసిన పోలీసులు
-మూడు గంటలసేపు ధర్నా నిర్వహణ
-తహసిల్దార్ హామీ మేరకు తాత్కాలికంగా ధర్నా విరమణ
- ధర్మవరం పట్టుచీరల వ్యాపారస్తుల
సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత కొన్ని నెలల కిందట ధర్మవరం పట్టణంలో మాంగల్య షాపింగ్ మాల్ ప్రారంభించడంతో పట్టణములోని చిన్న పెద్ద వ్యాపారస్తులు యొక్క వ్యాపారం పూర్తిగా డీలా పడడంతో పట్టణ వ్యాపారస్తులు, రెడీమేడ్ అండ్ టెక్స్టైల్స్ వ్యాపారస్తులు దాదాపు 200 మందికి పైగా తమ నిరసనను తెలియజేశారు. ఇందులో భాగంగా పట్టణములోని పుట్లమ్మ గుడి వద్ద నుంచి వివిధ కూడలిని ద్వారా ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. పుట్టపర్తి రోడ్డులో గల మాంగల్య షాపు వద్దకు చేరుకునేందుకు వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం అడ్డుకోగా, ఆర్టీసీ బస్టాండ్ వద్ద వ్యాపారస్తులందరూ కూడా భీష్మించి రోడ్డు వద్దనే తమ నిరసన ధర్నాను నిర్వహించారు. అనంతరం గిర్రాజు రవి, నీలూరి శ్రీనివాసులు, పోలా వెంకట నారాయణ, కోటి వెంకటేష్.... తదితరులు మాట్లాడుతూ పూర్వీకుల నుండి ధర్మవరం పట్టణంలో చేనేత పరిశ్రమను నమ్ముకొని వందలాదిమంది జీవనం కొనసాగిస్తున్నారని, అలాంటిది ఈ మాంగల్య షాపింగ్ మాల్ రావడం వలన కనీసం బోని కూడా కావటం లేద ని, వ్యాపారం చేసుకోవడానికి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని, అవి ఎలా తీర్చాలో మాకు తెలియటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, అప్పటి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హామీ ఇచ్చి మాట తప్పడంతో మా బ్రతుకులు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇప్పటికే పదుల సంఖ్యలో రెడీమేడ్ అండ్ టెక్స్టైల్ షాపులు, చిన్న పెద్ద వ్యాపారాలు మూసివేయబడ్డాయని తెలిపారు. ఈ ర్యాలీ చేసేటప్పుడు ట్రాఫిక్కు అంతరాయం కలగడంతో పోలీసులు ట్రాఫిక్ నియంత్రించగలిగారు. కేజీల ప్రకారం మాంగల్య షాపింగ్ మా వాళ్ల విక్రయాలు చేస్తుంటే, ప్రజలు మోసపోతున్నారని తెలిపారు. అంతేకాకుండా నాణ్యత కలిగిన చీరలు, తదితర వస్త్రాలు ధర్మవరంలో మాత్రమే లభ్యమవుతున్నాయని, కానీ మాంగల్య షాపింగ్ మాల్ వారు రాష్ట్రంలో ఉన్నటువంటి తమ బ్రాంచ్లలో మిగిలిన వస్త్రాలను తీసుకొచ్చి తక్కువ రేటుకు అమ్మడం, లేదా నాణ్యతలేని వస్త్రాలను కేజీల ప్రకారం అమ్మడం దారుణమని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల కిందట చెన్నై సిల్క్స్ ధర్మవరంలో ప్రారంభించే సమయంలో పట్టణ వ్యాపారస్తులంతా పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అప్పటి పోలీసులు మాకు సహకరించడంతో ఆ చెన్నై సిల్క్ నిరానీయకుండా చేయడం జరిగిందన్నారు. కానీ నేడు రాజకీయాలు జోక్యం చేసుకొని మా జీవన విధానమైన వ్యాపారాలను దెబ్బతీయడం సరి అయిన పద్ధతి కాదని వారు హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా తమ వ్యాపారాలు చేసుకుంటూ ఉంటే, కొంతమంది మా పోరాటాలను ఆపేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా బెదిరేది లేదని, మా పోరాటాలను కొనసాగిస్తామని, అంతేకాకుండా నిరాహార దీక్షలకు ఆత్మహత్యలకు వెనుకాడేది లేదని వారు తెలిపారు. మొత్తం మీద ఈ ధర్నా కార్యక్రమం అధికం కావడంతో టౌన్ సిఐ సుబ్రమణ్యం జోక్యం చేసుకొని ఆర్డిఓ, ఎమ్మార్వో, కమిషనర్లకు సమాచారాన్ని అందజేశారు. ఆర్డీవో కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎమ్మార్వో రమేష్ ధర్నా స్థలము వద్ద చేరుకొని, ధర్నా చేస్తున్న వ్యాపారస్తుల వద్ద గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మార్వో రమేష్ మాట్లాడుతూ ధర్మవరం పట్టు చీరలకు ప్రసిద్ధి కాంచిందని, అలాంటప్పుడు ఈ మాంగల్య షాపింగ్ మాల్ పెట్టడంలో కొంతవరకు వ్యాపారాలు నష్టాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని ఆర్డీవో తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి, మాంగల్య షాపింగ్ వాళ్లకు నోటీసులను పంపిస్తామని, వారితో చర్చించి, సాధ్యమైనంతవరకు మాంగల్య షాపింగ్ మాల్ను తొలగించేందుకు తన వంతుగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. దీంతో వ్యాపారస్తులందరూ కూడా ఎమ్మార్వో ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగా ధర్నాను విరమించారు. మా సమస్యలు పరిష్కరించకపోతే పట్టణ బందును అతి త్వరలో వ్యాపారస్తులతో చర్చించి బందును కూడా చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారస్తులు, రెడీమేడ్ అండ్ టెక్స్టైల్స్ వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టు చీరల వ్యాపారస్తుల సంఘం సభ్యులు, పట్టణ వ్యాపారస్తులు రెడీమేడ్ అండ్ టెక్స్టైల్స్, గార్మెంట్స్ వ్యాపారస్తులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ధర్నా విజయవంతం చేశారు.

## ఎర్రయ్య గారి పల్లిలో
# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని కమ్మవారి పల్లి పంచాయతీ ఎర్రయ్య గారి పల్లి గ్రామంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఏకాదశి వేడుకల సందర్భంగా గురువారం తొలి ఏకాదశి వేడు కలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆనవా యితీగా గ్రామంలోని గొల్ల కులస్తులు మంగళ వాయిద్యాలు నడుమ భక్తిశ్రద్ధలతో చెన్నకేశవ స్వామి దేవాలయానికి పూజా సామాగ్రిని తీసుకెళ్లి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామంలోని సుఖసంతోషాలతో, ఐకమత్యంగా ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులకు సాగుసాయం కింద రూ.20వేలు జమచేయాలి



**ధర్మవరం మేజర్ న్యూస్** ఖరీఫ్ పంటకాలం ప్రా రంభం కావడంతో ప్రభుత్వం ఇచ్చినహామి మేరకు రైతులకు సాగు సాయం కింద రూ.20 వేలు రైతుఖాతాలో జమ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. ఏపీ రైతుసంఘం కమిటీ పిలుపుమేరకు గురువారం మండలంలోని గొట్లూరు, తుమ్మల, పోతుకుంట, కుణుతూరు, చిగిచెర్ల, బడన్నపల్లి గ్రామాల్లోని సచివాలయాలు, ఆర్బీకేల వద్ద రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో 32 మండలాల్లో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాలో జమచేయాలని, అదేవిధంగా బ్యాంకుల్లో ఉన్న రుణాలను మాఫీ చేయాలన్నారు. గ్రామీణ ఉ పాధిహామి పథకం కింద 100రోజుల నుంచి 200రోజులు పనిదినాలు పెంచాలని, రూ.600లు కూలీ వేతనం చెల్లించాలన్నారు. పెండింగ్లో ఉన్న ఉపాధిహామి బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పశుగ్రాసం లేక పశువులు కళేబరాలకు వెళ్లుతున్నాయని వెంటనే పశువులకు గడ్డిని అందిం చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులను, కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఎం సీనియర్ నాయకులు ఎన్హెచ్ భాషా, జేవీ రమణ, మారుతి, హరి, నరసింహులు, ఎల్ఆదినారాయణ, నరసింహులు, ఓబిలేసు, సంజీవప్ప, ఆంజనేయులు, జగన్, మహబూబ్బాషా, తప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి కృషి
**- పత్తి చంద్రశేఖర్**



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఒక హెూటల్ అతిథి గృహంలో నియోజకవర్గ నాయకుల పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నాయకులకు సభ్యత్వ నమోదుపై దిశ నిర్దేశం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ బలోపేతానికి పని చేయాలన్నారు. సభ్యత్వ నమోదు వల్ల సభ్యత్వం పొందిన వారికి ప్రమాదవ శాస్తు మృతి చెందితే ఆ కుటుంబానికి 5 లక్షలు ప్రమాద బీమా వస్తుందన్నారు. పాక్షికంగా ప్రమాదం జరిగితే 50 వేలు బీమా వస్తుందన్నారు. అంతేకాక సీఎం రిలీఫ్ ఫండ్, ప్రభుత్వ పథకాలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే పార్టీలో క్రియ శ్రీలక పదవులు పొందవచ్చు అన్నారు. ఈ విషయాలను గ్రామాల్లో ప్రజలకు వివరిస్తూ విస్తృతంగా సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. సభ్యత్వ రుసుం 500 మాత్రమేనని నాయకులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గరం శ్రీనివాసులు, నియోజకవర్గం లోని వివిధ మండలాల నాయకులు విష్ణువర్ధన్, గాజుల నాగేంద్ర ప్రసాద్, పూల గోవర్ధన్, పట్టణ కన్వీనర్ రాము, మిషన్ శేఖర్, నవీన్, సతీష్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## స్పెయిన్ బాస్కెట్బాల్ కోచ్లతో ప్రత్యేక శిక్షణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్డిటి వారి సహకారంతో ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పెయిన్ దేశానికి చెందిన ఈ గల బాస్కెట్బాల్ క్లబ్ కు సంబంధించిన అంతర్జాతీయ బాస్కెట్బాల్ కోచులు మౌర్, ఓరి ఎల్, నటాలియా, పోల్ అను అంతర్జాతీయ సాయి కోచ్ లతో ఈ నెల 18వ తేదీ స్థానిక పట్టణ కాలేజీ మైదానమునందు ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక క్రీడాకారులకు అంతర్జాతీయ కోచ్ లతో ఉచితంగా ఈ నెల మాసాంతం వరకు శిక్షణా శిబిరాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని తెలిపారు. గతంలో వీరి శిక్షణ వల్ల ధర్మవరం ప్రాంతానికి చెందిన స్థానిక క్రీడాకారులు రాష్ట్ర ,జాతీయ స్థాయికి కూడా ప్రాతినిధ్యం వహించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో వీరి ప్రత్యేక శిక్షణను ఉపయోగించుకొని మరింత ఎదగాలని తెలిపారు. స్పెయిన్ బృందం వారు బాస్కెట్బాల్ క్రీడాకారులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్ బాస్కెట్బాల్ అసోసియేషన్ సభ్యుల చేతులమీదుగా క్రీడాకారులకు ఉచితంగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వాయల్పాడు హిదాయత్తుల్ల, కోచ్ సంజయ్, ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు జస్వంత్, హరిజిత్తు ప్రణవ్, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాపోటీల్లో
## సత్తాచాటిన
# యశోద విద్యార్థులు



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఈ నెల 8వ తేదీనుంచి 12వతేదీ వరకు నేపాల్లో జరిగిన అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీల్లో సత్తా చాటినట్టు పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ తెలిపారు. పాఠశాలలో 10వతరగతి చదువుతున్న తమ్మయిచరణ్, యశ్వంత్ కుమార్, అంతర్జాతీయ టార్గెట్బాల్ పోటీల్లో పాల్గొని ఇండియా టీమ్కు ప్రాతినిధ్యం వహిం చి రెండవ స్థానాన్ని కేవలం చేసుకున్నారన్నారు. ఈ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ తో పాటు ప్రిన్సిపల్ అనూప్,వ్యాయామ ఉపాధ్యాయు లు, ఉపాధ్యాయ లుగురువారం ఘనంగా సత్కరించి అభినందించారు.



### వీకే ఆదినారాయణ రెడ్డి పోరాట ఫలితమే

# హంద్రీనీవా ప్రాజెక్ట్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో సిపిఐ ఉద్యమ నిర్మాత, మీకే ఆదినారాయణ రెడ్డి పోరాటంతోనే హంద్రీనీవా ప్రాజెక్టు వచ్చిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని సమతా గ్రామంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కమ్యూనిస్టు పార్టీ ముఖ్య నాయకులు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి 27 వర్ధంతి నిర్వహించారు. తొలుత వీకే చిత్రపటానికి సిపిఐ నాయకులు ,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ముఖ్యఅతిథిగా మల్లికార్జున హాజరై మాట్లాడుతూ అనంతపురం జిల్లా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో వీకే. ఆదినారాయణ రెడ్డి , నీలం రాజశేఖర్ రెడ్డి , ఐదు కల్లు సదాశివన్ క్రియాశీల పాత్ర పోషించారని కొనియాడారు. స్వాతంత్ర పోరాటంలో దేశానికి విముక్తి కలగాలని బ్రిటిష్ ప్రభుత్వం పైన పోరాటం నిర్వహించారన్నారు. విద్యార్థి దశలోనే ఆర్ట్స్ కాలేజ్ లో బ్రిటిష్ ప్రభుత్వం పైన పోరాటం చేసి జైలుకు పోవడం జరిగిందన్నారు. పేదవాళ్ల కోసం కష్టజీవుల కోసం కమ్యూనిస్టు పార్టీ తరఫున పోరాటం చేశారు, రాయలసీమలోని నీటి కష్టాల గురించి ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు,శ్రీశైలం జలాలను, తీసుకురావాలని ఎంతో పోరాటం చేశారాన్నారు.అప్పట్లో వీకే.ఆదినారాయణ రెడ్డి చేసిన పోరాటమే ఇప్పుడు ఉన్న హంద్రీనీవా ప్రాజెక్టు అని ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు మేము తెచ్చామంటే మేము తెచ్చామని వీళ్లు గొప్పలు చెప్పుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో వీకే.ఆదినారాయణ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి రమేష్, నియోజకవర్గం నాయకులు దుర్గాప్రసాద్, నగేష్,మండల నాయకులు జీపీ.ఓబులేసు, మన్నీల వెంకటరాముడు, శ్యామ్, హుస్సేన్ పీరా,వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

### యాజమాన్య పద్ధతులతో

# అధిక దిగుబడి :

## హెచ్ ఓ శైలజా



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ఉద్యాన అధికారి శైలజా ఆధ్వర్యంలో కేకే అగ్రహారం గ్రామంలో రైతు సేవ కేంద్రమును , మరియు దానిమ్మ, అరటి ,ద్రాక్ష, టమోటా పంటలు సాగుచేసిన రైతుల తోటలను పరిశీలించారు. ముఖ్యంగా ఇప్పుడు దానిమ్మ పూత దశ ఉన్నందువలన అధిక దిగుబడి కొరకు ఎరువుల యాజమా న్యం, మరియు దానిమ్మలో వచ్చు మేజర్ తెగుళ్లు బ్యాక్టీరియాను అరికట్టే మందులను గురించి రైతులతో చర్చించడం అయినది, అదేవిధంగా ఇతర పంటలు సాగు పైన కూడా రైతులతో చర్చించి తగు సూచనలు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో వి హెచ్ఏ కావ్య, రైతులు పాల్గొన్నారు.



## తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే వర్తింప చేయాలి.. ఏపీటీఎఫ్ డిమాండ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షుతన నిర్వహించారు. సమావేశానికి ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. నరసింహులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకే అమలు చేయడం కోసం చర్యలు తీసుకోవాలని లేదంటే గ్రామీణ, మారుమూల గ్రామాల్లోని విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు లక్షలాదిమంది విద్యార్థులు తరలిపోతారని... ఇప్పటికే దాదాపు మూడు సంవత్సరాల నుంచి పది లక్షల మంది విద్యార్థులకు పైగా ప్రభుత్వ పాఠశాలలను వదిలి ప్రైవేట్ పాఠశాల వైపు తరలి వెళ్లారని దీన్ని నివారించాలంటే కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికి మాత్రమే పరిమితం చేయాలని విద్యా సంస్థలు పూర్తిగా ప్రభుత్వ రంగంలో ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్ ఏ సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉన్నందున ప్రభుత్వమే చొరవ తీసుకొని ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు నూతన ప్రభుత్వము తక్షణమే ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంతో చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ సి రాజుద్దీన్, ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు రమణ, సర్దార్ వలి, ఆడిట్ కమిటీ కన్వీనర్ కోటగిరి వన్నప్ప, జిల్లా నాయకులు కే పాతిరెడ్డి ప్రసాద్, హనుమంతు, ఈశ్వరయ్య, ఎల్లప్ప ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణకు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 2020-21 రైతు ఉద్యమం సందర్భంగా సంయుక్తా కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకి రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉద్యమం హామీలను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ ఆనాడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నాన్చుడు ధోరణి ప్రభుత్వాలకు మంచిది కాదన్నారు. రైతుల డిమాండ్లన్నింటినీ పరిష్కరించే దిశగా ఎంపీలు పార్లమెంట్లో మంత్రుల వద్ద చర్చించాలని ఆయన కోరారు ప్రధానంగా అన్ని పంటలకు సి2 ప్లస్ 50% ప్రకారం మద్దతు ధరల చట్టం చేసి అమల కోసం హామీలు ఇవ్వాలన్నారు. రైతులు వ్యవసాయ కార్మికులకు ఒకసారి రుణముక్తి కలిగించాలాన్నారు. వ్యవసాయ ఆత్మహత్యలు లేకుండా అత్యంత ప్రమాదకరంగా మారనున్న స్మార్ట్ మీటర్లు రద్దుచేసి విద్యుత్తు ప్రైవేటీకరణ చట్టాన్ని రద్దు చేయడం ద్వారా సమగ్ర బీమా పథకం అన్ని పంటలకు పసుపు పోషణ సంబంధిత ప్రభుత్వ రంగం పరిధిలోనే వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు రైతులు వ్యవసాయ కార్మికులకు అందరికీ పింఛన్లు ప్రతినెల పదివేలకు పెంచి ఇవ్వాలని రైతు అనుకూలమైన భూసేకరణ చట్టం 2013ను అమలు చేసి ప్రతి సంవత్సరం పెరిగే భూమి ధరలకు అనుగుణంగా అమలు చేయాలన్నారు ప్రాజెక్టులకు ప్రభుత్వ ప్రైవేటు అవసరాలకు బలవంతపు భూసేకరణకు భూమి కోల్పోయిన వారికి ఇతర విధంగా నష్టపోయిన వారికి పునరావాసం కల్పించి వారికి న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ స్పందిస్తూ అన్నిటి పైన జరగనున్న పార్లమెంటులో , కేంద్ర మంత్రుల వద్ద చర్చించి రైతాంగానికి తగు న్యాయం చేకూర్చడానికి నా వంతు కర్తవ్యం గా నేను పార్లమెంట్లో పోరాడుతానని నాయకులకు హామీ ఇచ్చారు.ఈ వినతి పత్రం కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పి. రామకృష్ణ, జిల్లా కోశాధికారి రాయుడు,రైతు సంఘము వైస్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్ రెడ్డి, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాయుడు రైతు సంఘము నాయకులు వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న మానవ మృగాలను ఉరితీయాలి

### ఇండియన్ మైనారిటీ హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షులు కడియాల ఫక్రుద్దీన్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అభం శుభం తెలియని చిన్నారులపై కామంతో అత్యాచారం చేసి హత్య కు పాల్పడుతున్న మానవ మృగాలను ఉరితీయాలని ఇండియన్ మైనారిటీ హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షులు కడియాల ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొన్న నంద్యాల జిల్లా పగిడాల మండలం ముచ్చుమరిలో చిన్నారిపై ముగ్గురు మైనర్ బాలురు అత్యాచారానికి పాల్పడి ఆపై హత్య చేసి శవాన్ని ఎక్కడ పడేశారో కూడా అంతుచిక్క లేని పరిస్థితి ఉందన్నారు. ఈ ఘటన మరొక ముందే మరలా తిరుపతిలో గంజాయి మత్తులో ఓ మానవ మృగ చేతుల్లో మరో 8 ఏళ్ల చిన్నారి బలైందని ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్ కు చెందిన దంపతుల రెండవ కుమార్తె ఆడుకుంటుండగా అదే బీహార్ చెందిన 20 ఏళ్ల యువకుడు బిస్కెట్లు ఇస్తానని ఆశ చూపి అత్యాచారానికి పాల్పడి దారుణంగా హత్య చేసి ముళ్ళ చెట్లల్లో పడేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్ని కఠిన చట్టాలు, శిక్షలు విధించిన చిన్నారులపై అఘాత్యాలు పెరిగిపోతున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి ఈ ఘటనలపై సీరియస్ గా తీసుకొని , ఇలాంటి ఘటనలు ప్రభాతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సంక్షేమ హాస్టళ్లకు పెండింగ్ లో ఉన్న డైట్ బిల్లు లు, కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ కు ఏఐఎస్ఎఫ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ కరువుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు పట్టణ ప్రాంతాలకు వచ్చి పట్టణాల్లో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్స్ లో విద్యను అభ్యసిస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టల్స్ - 58 ఉన్నాయి దాదాపుగా 8 వేలకు మంది పైబడి బీసీ సంక్షేమ హాస్టల్స్ లో విద్యను అభ్యసిస్తున్నారు. ఎస్సీ హాస్టల్స్ జిల్లావ్యాప్తంగా 51 ఉన్నాయి, ఇందులో ఇది 5 వేలకు పైబడి విద్యార్థులు ఉంటున్నారు. అదే విధంగా ఎస్టి సంక్షేమ హాస్టల్స్ జిల్లాలో 8 ఉన్నాయి, ఇందులో దాదాపు 700 మంది విద్యార్థులు దాకా విద్యను అభ్యసిస్తున్నారు. జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ నిర్వహిస్తున్న భవనాలన్నీ కూడా పురాతనమైనవి శిథిల వ్యవస్థకు చేరుకున్నాయి. మరికొన్ని సంక్షేమ హాస్టల్స్ అద్దె భవనంలో నడుపుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైతే చాలు వర్షపు నీరు హాస్టల్ గదుల్లోకి రావడం హాస్టల్ పై పొక్కులు ఊడిపోవడం కాంపౌండ్ వాల్సు మరియు గోడలు చీలడం పడిపోవడం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షకాలం ప్రారంభమైతే విద్యార్థులు ప్రాణాలు అరిచేతులో పెట్టుకుని బ్రతకాల్సిన పరిస్థితి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ఏర్పడింది. ఒకవైపు అనేకమైన సమస్యలు నడుమ విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటే మరొకవైపు కడుపునిండా తినడానికి నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. బీసీ సంక్షేమ హాస్టల్స్ లో దాదాపు ఏడు నెలల నుంచి కాస్మోటిక్ మెస్ చార్జీలు ఫ్రీ మెట్రిక్ 2,03,08,446 రూపాయలు పోస్ట్ మెట్రిక్ 1,00,11,735 రూపాయలు పెండింగ్ లో ఉన్నాయి విడుదల కాకపోవడంతో విద్యార్థులు అర్ధాకులతో విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. ప్రస్తుతం పెరిగిన ధరలు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా ఉపాధ్యక్షురాలు రజిత పట్టణ కార్యదర్శి శివ పట్టణ నాయకులు చందు, గణేష్,రాజేష్,సాయి, తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం..

## మర్యాద పూర్వకంగా కలిసిన పోలీసు అధికారులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**



అనంతపురం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ని జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు ఈరోజు మర్యాద పూర్వకంగా కలిశారు. అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణలు నూతన ఎస్పీకు పుష్పగుచ్ఛం అందజేసి జిల్లా పోలీసు కార్యాలయం వద్ద స్వాగతించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం డీఎస్పీలు టి.వి.వి ప్రతాప్, బి.శ్రీనివాసులు, శివభాస్కర్ రెడ్డి, జనార్ధన్ నాయుడు, బి.వి.శివారెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్ మరియు సి.ఐ లు ఇందిర, షేక్ జాకీర్, రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణీకిశోర్, ప్రతాప్ రెడ్డి, నారాయణరెడ్డి, ఇస్మాయిల్, వెంకటేష్ నాయక్, రామకృష్ణారెడ్డి, దేవానంద్, నరేంద్రరెడ్డి, మునిస్వామి, సంజీవులు, వెంకట్రామిరెడ్డి, శ్రీధర్, హరినాథ్, నాగరాజు, ఆర్ ఐ లు రాముడు, మధు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, వెంకటేశ్వర్లు, స్వామి నాయక్ , లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, సూపరింటెండెంట్లు, గోపికృష్ణ, ప్రసాద్, సావిత్రమ్మ, శివ, తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు.








### అన్ని వర్గాల ప్రజలను జనసేన పార్టీకి

# దగ్గర చేయడమే లక్ష్యంగా పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు

**మండల అధ్యక్షులు, క్రియాశీలక వాలంటీర్లతో కలిసి పార్టీ సభ్యత్వ నమోదుకు శ్రీకారం**

**జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు, అన్ని వర్గాల ప్రజలను పార్టీకి మరింత దగ్గర చేర్చాలన్న లక్ష్యంతో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదుకు పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు జనసేన పార్టీ ఉరవకొండ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ తెలిపారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గౌతమ్ కుమార్ ఉరవకొండ నియోజకవర్గ కేంద్రం స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వం పట్ల ప్రజలు బలమైన నమ్మకం, గట్టి విశ్వాసాన్ని పెంచుకున్నారని ఆయన గుర్తు చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం ఫలితాలను ప్రజలు జనసేన పార్టీకి అందించడమే ఇందుకు నిదర్శనంగా గుర్తు చేశారు. క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న సభ్యులకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రూ.5లక్షల ప్రమాద బీమా, గాయపడిన వారికి రూ.50వేలు ఆసుపత్రి వైద్య ఖర్చులకు మంజూరు చేసే విధంగా ఆయన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున పూర్తిస్థాయిలో భరోసా కల్పిస్తూ, పార్టీని బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. జూలై 18 వ తేదీ నుంచి 28వ తేదీ వరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు అవకాశం కల్పిస్తున్నట్లు గౌతమ్ కుమార్ తెలిపారు. సభ్యత్వ నమోదుకు స్థానిక పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని, క్రియాశీలక సభ్యత్వం కోసం ఆధార్ కార్డ్, పాస్ ఫోటో, నామిని ఆధార్ కార్డ్ తో పాటు రూ.500ల సభ్యత్వ రుసుము చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉరవకొండ, వజ్రకరూర్, విడపనకల్, బెలుగుప్ప, కూడేరు మండల అధ్యక్షులు చంద్రశేఖర్, అచ్చానాల కేశవ్, గోపాల్, సుధీర్, నగేష్, మండల కమిటీ నాయకులు దేవేంద్ర, రాజేష్, హరి శంకర్ నాయక్, రమేష్, మల్లేష్ గౌడ్, మనీ కుమార్, ధనుంజయ, చిరు, నరేంద్ర, నీలకంఠ, భీమేష్, బోగేష్, రమేష్, భీమేష్, శివ, శేఖర్, వంశీ పెద్ద ఎత్తున జన సైనికులు పాల్గొన్నారు.



### పారిశుద్ధ్య కార్మికుల

# గోడు పట్టించుకోండి

## సిఐటియు నాయకులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** చాలిచాలని వేతనం, ఉద్యోగ భద్రత లేక సుమారు రెండు దశా బ్దాలుగా స్థానిక పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న మా గోడు ఏ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ గురువారం సిఐటియు నాయకులు ఆటోపెద్దన్న డిమాండ్ చేశారు. మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న 15 మంది పారిశుద్ధ్య కార్మికులు సుమారు 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న నేటికీ వారిని పేర్మినెంట్ చేయడం లేదన్నారు. వారికి కేవలం 6000 రూపాయలు వేతనం చెల్లిస్తున్నారన్నారు. అలాగే 2016 నుండి వారికి ఆర్డర్ కాపీ ఇవ్వ లేదన్నారు. తద్వారా వారు దినకూలీలుగా విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.26వేలు కనీస వేతనం చెల్లించాలని, వారి కి అందించే, సబ్బులు, నూనెలు, మాస్కులు, గ్లౌజులు, కాస్మె టిక్స్ వస్తువులను నెలనెలా అందించాలని తెలి పారు. కార్మికులకు అందాల్సిన చట్టపరమైన హక్కులను అందిం చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుం దన్నారు. వీరి సమ స్యలు పరిష్కారం కోసం సమ్మెబాట పడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వెంకటేష్, నాగప్ప, ఆదినారాయణ, ఆంజ నేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్మికుల సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు.

### జిల్లా కలెక్టరేట్ లో వినతి..

# విద్యార్థి భవితకు భరోసా



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమంలో ఇచ్చిన వినతి ఓ తండ్రి లేని నిరుపేద విద్యార్థి భవితకు భరోసా కల్పించింది. ఎంఈఓ రమణప్ప మాట్లాడు తూ మండల పరిధిలో ని నల్లచెర్లోపల్లికి చెందిన పి.లక్ష్మీ భర్త సోమశేఖర్ అనారో గ్యంతో మృతి చెందారు. లక్ష్మి వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తోంది. ఆమె కుమారుడు బాలాజీ ఆరో తరగతి చదువుతూ విద్యలో ప్రతిభ చూపేవాడని ఇంటి పెద్దను కోల్పో వడంతో తన కుమా రుడిని చదివించే స్తోమ త లేకపోవడం తన కొడుకు ఉన్నత విద్య అభ్యసించాలని ఆలోచనతో లక్ష్మి జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తన కుమారుడు చదువుకు సాయం చేయాలంటూ వినతి పత్రం ఇవ్వడం జరిగిం దన్నారు. వినతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర కు వారు ముదిగుబ్బ మండలానికి చెందిన వారు కావడంతో తమ కార్యాలయానికి ఆదేశాలు అందాయ న్నారు. మండలంలో వసతి కల్పించడానికి అవకాశం లేకపోవ డంతో జిల్లా కేంద్రమైన అనంతపురంలో ఎస్ ఎస్ బి ఎన్ పాఠశా లలు ఏడవ తరగతిలో చేర్పించి, స్థానిక సోషల్ వెల్ఫేర్ వాయిస్ హాస్టల్ నందు వసతి కల్పించామన్నారు. దీనితో సదరు విద్యార్థిని హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నామకరణం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన టీడీపీ నాయకులు



**పరిగి, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన అశోక్ కుమారుడు తీయన్స్ నామకరణం సందర్భంగా ట్రాక్టర్ అండ్ టింబర్స్ మార్చంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సంజీవరాయప్ప ఆధ్వర్యంలో బిందునగర్ ప్రశాంతి వృద్ధాశ్రమంలో 100మందికి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ పరిగి మండలంలో సుదీర్ఘ ప్రజా నాయకుడిగా సేవలందించిన కాపు సంజీవరాయప్ప మనవడు నామకరణం సందర్భంగా మొదటగా సంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించారు. మోద సాయిబాబా మందిరంలో 500మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ తమ తండ్రికి విద్య అన్నదానం కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడమంటే ఎంతో ఇష్టమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యశాల వైద్యులు ముని చంద్రిక, హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం గురించి విచారించారు. అవసరమైన విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహం పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత అవసరమని అంటూ వ్యాధులు రక్తహీనత పై అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారం అందుతోందా అని విచారించారు. అతిసారం, జ్వరాలు, దగ్గు, పడిశం, గజ్జి, తామర, కంటి జబ్బులు లాంటివి రాకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని వివరించారు. వంట గదులు, భోజనశాలను డాక్టర్ పరిశీలించారు. స్నానాల గదులు, టాయిలెట్, విశ్రాంతి గదులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, హాస్టల్ అధికారి కుర్షద్ అలీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి దృష్టికి ఆదర్శ పాఠశాలల సమస్యలు.



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి ఆదర్శ పాఠశాలలో ఉన్న పాఠశాల, విద్యార్థుల సమస్యలపై ఆ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకువెళ్లారు. వారు గురువారం పెనుగొండలోని మంత్రి కార్యాలయానికి వెళ్లి పలు విషయాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పాఠశాల అసంపూర్తి భవనం నిర్మాణ పనులు, 600 మంది విద్యార్థులకు త్రాగడానికి ఆరో సదుపాయం కల్పించాలని, పాఠశాల ముందు సిసి రోడ్డు నిర్మాణం హాస్టల్ విద్యార్థుల సమస్యల ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మంత్రికి పుష్పగుచ్చమంద చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రధాన చార్యులు హమారా రమేష్ బాబు చెర్లోపల్లి ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యులు పూజారీ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలు

### ఆకట్టుకున్న పారాడు బండ్లు, ఉట్లమాను మహోత్సవం

**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలం బాలిరెడ్డి పల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి ఏకాదశి ఉత్సవాలు మూడు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, గురువారం ఆశేష భక్తుల నడుమ వేదమంత్రాలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, లక్ష్మీదేవి మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామివారిని వివిధ రకాల పూలంకరణతో అలంకరించి భక్తతులకు దర్శన భాగ్యం కల్పించారు, సాయంత్రం బాల రెడ్డి పల్లి గ్రామస్తులు, యువకులు ఎంతో ఉత్సాహంతో నిర్వహించిన పారాడు ఎద్దుల బండ్లు ప్రదర్శన ఉత్సవం పలువురిని ఆకట్టుకున్నాయి. ఇదేవిధంగా ఉట్లమాను మహోత్సవ కార్యక్రమం ఎంతో ఉత్సాహం నింపింది. ఎంతో చారిత్రక చరిత్ర గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దాతల సహకారంతో ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు, స్వామివారిని కోరిన కోర్కెల తీర్చే దైవంగా పలువురు భావిస్తుంటారు. నిత్య పూజలతో పాటు ప్రతి ఏడాది ఆషాడ మాసంలో వచ్చే ఏకాదశి పండుగ పర్వదిన మహోత్సవ కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో బాల రెడ్డి పల్లి, ముద్దిరెడ్డిపల్లి, శాసనకోట సమీప ప్రాంతాలతో పాటు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి విరివిగా భక్తాదులు విచ్చేసి స్వామి వారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారిని దర్శించడానికి వందలాది మంది భక్తులు క్యూలో నిల్చొని స్వామివారికి పూజలు గావించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేపట్టారు.







### పదోతరగతి నుంచే మద్యపానం..

## ప్రాణాల మీదకు తెచ్చిన వైనం

**ఈ అలవాటుతో కుళ్లిపోయిన పాంక్రియాస్**

**బతికే అవకాశాలు దాదాపు లేవన్న వైద్యులు**

**కిమ్స్ సవీరా ఆస్పత్రిలో సంక్లిష్టమైన శస్త్రచికిత్స**

**పూర్తిగా కోలుకున్న యువకుడు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పదో తరగతి చదివే సమయం నుంచే ఉన్న మద్యపానం అలవాటు.. ఓ యువకుడి ప్రాణాల మీదకు తీసుకొచ్చింది. 16 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచి మద్యపానం అలవాటైపోయిన ఓ యువకుడికి.. దాని కారణంగా పాంక్రియాస్ (క్లోమం) బాగా పాడైపోయి, కుళ్లిపోయిన స్థితికి చేరుకోవడంతో ప్రాణాపాయం ఏర్పడింది. ఇన్ఫెక్షన్ తీవ్రస్థాయిలో వ్యాపించడంతో శస్త్రచికిత్స చేసినా బతికే అవకాశాలు దాదాపు లేవనే బెంగళూరులోని పలు ఆస్పత్రుల వైద్యులు అసలు కేసు తీసుకునేందుకే ఇష్టపడలేదు. అలాంటి కేసులో అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేయడమే కాక.. రోగి ప్రాణాలను విజయవంతంగా కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ ఎన్.మహ్మద్ షాహిద్ తెలిపారు.

“హిందూపురానికి చెందిన 26 ఏళ్ల లోకేష్‌కు తాను పదోతరగతి చదివే సమయం నుంచి మద్యపానం అలవాటు ఉంది. కొంతమందిలో దానివల్ల మరీ అంత సమస్యలు రాకపోయినా, కొందరికి మాత్రం శరీర తత్వం కారణంగా తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. లోకేష్‌కు పాంక్రియాస్ చుట్టూ నీరు చేరి, ఒక గోడలా తయారైపోవడమే కాక.. బాగా చీముపట్టి విపరీతమైన ఇన్ఫెక్షన్ (నెక్రోసిస్)కు దారితీసింది. అతడు బీఎస్సీ ఎనస్థీషియా టెక్నాలజీ చదువుతూ వైద్యరంగంలోనే ఉన్నాడు. సమస్య వచ్చిన మొదట్లో ఇక్కడ చూపించుకున్నప్పుడు మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ మనోజ్‌కు చూపించారు. ఆయన కొన్ని మందులు ఇచ్చి, శస్త్రచికిత్స అవసరం అవుతుందని చెప్పారు. దాంతో రోగి, అతడి బంధువులు బెంగళూరు తీసుకెళ్లారు. అక్కడ మూడు నాలుగు పెద్దపెద్ద ఆస్పత్రుల కు తిరిగారు. ఇలాంటి కేసులో శస్త్రచికిత్స చేయకపోతే బతికే అవకాశాలు దాదాపు ఉండవు. ఒకవేళ చేసినా, 60-70% మంది చనిపోతారు. బతికేవారిలో కూడా జీవితాంతం ఏవో ఒక సమస్యలు వస్తూనే ఉంటాయి. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితి ఉండటంతో బెంగళూరు ఆస్పత్రులలో వైద్యులెవరూ ఈ కేసు తీసుకోవడానికి ఇష్టపడలేదు. ఇన్ఫెక్షన్ తీవ్రస్థాయిలో ఉండటంతో పాటు గుండె రేటు కూడా గణనీయంగా పెరిగిపోయింది. రక్తపోటు పడిపోయింది. క్లోమం పూర్తిగా పాడైపోవడంతో దాన్ని తొలగించక తప్పలేదు. ఇన్ఫెక్షన్ ప్రేగులకు కూడా విస్తరించడంతో ముందు జాగ్రత్తగా స్టోమా చేశాం. దీన్ని మరో రెండు మూడు నెలల తర్వాత మళ్లీ లోపల పెట్టేస్తాం.

ఈ శస్త్రచికిత్స తర్వాత లోకేష్ పూర్తిగా కోలుకున్నాడు. అయితే, పాంక్రియాస్‌ను తొలగించడం వల్ల భవిష్యత్తులో అతడికి కచ్చితంగా మధుమేహం వస్తుంది. ఇన్ఫెక్షన్లు వ్యాపించే ప్రమాదం కూడా ఉంటుంది. మధుమేహ నియంత్రణకు టాబ్లెట్లు గానీ, ఇన్సులిన్ గానీ వాడాల్సి ఉంటుంది. మద్యపానానికి పూర్తిగా దూరం కావాలి. ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్త పడాలి” అని డాక్టర్ మహ్మద్ షాహిద్ వివరించారు.

హైదరాబాద్, బెంగళూరు లాంటి పెద్ద నగరాల్లో ఇలాంటి శస్త్రచికిత్సలకు దాదాపు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుంది. దీన్ని కిమ్స్ సవీరా ఆస్పత్రిలో కేవలం రూ.2లక్షలకే చేశారు. ఇలాంటి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడినందుకు డాక్టర్ మహ్మద్ షాహిద్‌కు, కిమ్స్ సవీరా ఆస్పత్రి యాజమాన్యానికి లోకేష్, అతడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.





## అరుణాచలంలో చతుర్మాసం సందర్భంగా హోమాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

పరమ పవిత్రమైనటువంటి చతుర్మాసం ప్రారంభం, దక్షనాయన ప్రవేశం, తొలి ఏకాదశి పండగలను పురస్కరించుకొని మూక్తి క్షేత్రమైన అరుణాచలంలోని వేదనగిరి లో సాయి ట్రస్ట్ సహకారంతో జీసస్ నగర్ రేణుక యలమ్మ దేవాలయం ప్రధాన అర్చకులు పార్థసారథి శర్మ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దశమి నాడు ప్రదోష సమయంలో పరమాచార్య స్వామి వారి అరాదన అనురాధ నక్షత్రం రోజున స్వామి వారి చిత్ర పటాన్ని మరియు పాదుకలను చేతులలో ఉంచుకొని నామ సంకీర్తనతో 17 కి.మీ గిరి ప్రదక్షణ చేసారు. ఈ కార్యక్రమంలో అదిక సంఖ్యలో గిరి ప్రదక్షణ భక్తులు పాల్గొన్నారు.

రెండవ రోజు వేద నగరి లోని 14 అడుగుల నర్మదా భాను లింగానికి, పరమాచార్య స్వామి వారి విగ్రహానికి, పాదుకలకు పంచామృతాలతో, విశేష ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు.

చివరిరోజు గణపతి, నవగ్రహ, రుద్రా,చండి, గాయత్రి హోమలను నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమానికి గత 18 సంవత్సరాలుగా అరుణగిరి లో తపస్సు నిర్వహిస్తూ, నిరాహారి, ఏకావస్త్ర దారి బ్రహ్మచారి బ్రహ్మచైతన్య పాల్గొని పూర్ణాహుతి ని సమర్పించారు.

ఈ కార్యక్రమ నిర్వాహకులు పార్థసారథి శర్మ మాట్లాడుతూ లోక కళ్యాణం కొరకు గత 5 సంవత్సరాలుగా పరమాచార్య స్వామి వారి కార్యక్రమాన్ని ప్రతి నెల అనురాధ నక్షత్రం లో నిర్వహిస్తున్నామని అరుణాచలం లో నిర్వహించడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు.

సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ గత 16 సం. గా చాతుర్మాస దీక్ష నిర్వహిస్తున్నామని 17వ సారి తొలి ఏకాదశి సందర్భంగా అరుణాచలం లో చాతుర్మాస దీక్ష ప్రారంభించమని తెలిపారు. ఈ కార్యక్రమం లో లక్ష్మి నరసింహ శర్మ, సుదర్శన శర్మ, ఆశ్రమ నిర్వాహకులు సంధ్య రాణి, సేవకులు సురేష్, అలీ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## హరిత అనంత చేయడం అందరి బాధ్యత

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు "హరిత అనంత" కార్యక్రమం క్రింద మొక్కలు నాటించి ప్రతిజ్ఞ చేయించి ప్రతి మొక్క ను సంరక్షించడానికి ప్రతి ఒక్కరూ వారు నాటిన మొక్క ను అడాప్ట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్ర్యమంలో ఎంపీపీ దాసరి సునీత , ఎంపిడిఓ యం. శోభారాణి , ఈఓఆర్డి దామోదరమ్మ, ఏవో శ్రీవాణి, ఏపీఓ సుజాత, ఉపాధి హామీ సిబ్బంది తో పాటు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం

# రూ.20వేలు అమలు చేయాలి

### ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు

**డి హీరేహల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20,000లు ఇవ్వాలని 2023 ఖరీఫ్ రబి ఇన్సూరెన్స్ ప్రకటించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉపాధి హామీ పనులకు 200రోజులు పని కల్పించాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జునతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు సచివాలయానికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఖరీఫ్ రబీలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, సకాలంలో వర్షాలు రాక సాగుచేసిన వేరుశనగ, పప్పుశనగ, కంది, మిరప, పత్తి, ఆముదం, జొన్న,కొర్ర,మొక్కజొన్న, సూర్యకాంతి, మినుములు, పెసలు, అలసందలు, స్వయాభిను, ఉలవలు, తెల్లపూసలు ఇతర పంటలకు పూర్తిగా నష్టం జరిగింది. ఆయకట్టు కింద సాగుచేసిన మిరప పంటకు చివర్లో నీరు ఉండక తీవ్రంగా నష్టపోవడం జరిగింది. దీనితో పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడం వల్ల చేసిన ఎలా కట్టాలో తెలియక దిక్కు తోచని స్థితిలో రైతులు కౌలు రైతులు ఉన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2023 కార్యక్రమం 28 మండలాలను రభీలో 19 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సహాయం వెంటనే రైతులు కాతులకి జమచేసి 2023 ఖరీఫ్ రబి లో పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు పంటల బీమా ప్రకటించాలి కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి రుణాలు పంట నష్టపరిహారం కౌలు రైతులకు ఇవ్వాలి ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పనులు కల్పించి 600 రూపాయలు రోజు కూలి ఇవ్వాలి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి గ్రామంలో వ్యవసాయ విద్యుత్ మోటర్లు ఉన్నాయి గత ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తే రాజకీయం అనుసంధానంతో నిమిత్తం లేకుండా రైతులు అందరం ఏకమై మీటర్లు పెట్టకుండా అడ్డుకున్న విద్యుత్



మోటర్లు పెట్టేందుకు తెచ్చిన ప్రభుత్వ జీవో నెంబర్ 22 రద్దు చేయవలసిందిగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాల్సిందిగా కోరుచున్నాము గ్రామంలో కౌలు రైతులు పెద్ద సంఖ్యలో ఉన్నారు కౌలు రైతులకు గుర్తింపు కార్డులకు భూ యాజమాని సంతకం తప్పనిసరి చేశారు దాని వలన కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం రైతుబికాడులు ఇవ్వాలి పెట్టుబడి సాయం బ్యాంకు రుణాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పౌలు రైతులకు కూడా అమలు చేయాలి గ్రామంలో భూమిలను వ్యవసాయ కార్మికులు పేద రైతులు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పనులకు వెళుతున్నాము కరువు సకాలంలో ఉపాధి పని మాకు జీవన ఉపాధి అని కల్పిస్తున్నది కుటుంబాన్ని వంద రోజులు పని దినాలు ప్రభుత్వమే ప్రభుత్వ నిర్ణయించింది వంద రోజులు పూర్తిగా అయిపోయాయి కారీఫ్ సీజన్ ప్రారంభమైన వర్షా ప్రభావం పరిస్థితుల వలన వ్యవసాయం పనులు దొరకడం లేదు కనుక ఉపాధి హామీ పని 200 రోజులకు పెంచాలి రోజు కూలి 600 రూపాయలు పెంచి అమలు చేసి తక్షణమే పెండింగ్ లో ఉన్న బిల్లులు ఇచ్చి పై సమస్యలు పరిష్కరించి రైతులు పోలీలు పౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ గంగాధర, రైతులు పాల్గొన్నారు.




### అధికారులు చేయలేని పని

# అభిమానులు చేశారు

**- దోమల నివారణ లో టిడిపి యువత**

**- యువత ముందడుగుతో గ్రామ ప్రజల హర్షం**

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** అధికారులు చేయలేని పని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అభిమానులు దోమల నివారణకు చర్యలు చేపట్టారు. తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామం నందు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అభిమానులు టిడిపి యువత తలారి శంకర్ ఆధ్వర్యంలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని సొంత నిధులతో ట్రాక్టర్ ఏర్పాటు చేసి మురుగునీటి కాలువల్లో దోమల మందును పిచికారి



చేశారు. అధికారులు సచివాలయానికి అంకితమై గ్రామంలోని పరిసరాలు గాని, ప్రజా సమస్యలు గానీ పరిశీలించడంలో విఫలమయ్యారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. మురుగునీటి కాలువల విషయానికొస్తే సంవత్సరానికి రెండుసార్లు శుభ్రం చేస్తే మహాభాగ్యం. ఇప్పటికీ గ్రామంలో కాలువలు దుర్వాసనతో దౌర్భాగ్యంగా కనిపిస్తున్నాయి. గ్రామ సమస్య పరిష్కారం అధికారులకు అలసత్వం అని చెప్పవచ్చు. ఇప్పటికైనా గ్రామ ప్రజల మీద దయవుంచి అధికారులు సచివాలయం విడిచి వీధుల్లో పర్యవేక్షించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామ అభివృద్ధి కోసం అధికారులు పాటుపడాలని ప్రజలు కోరుకుంటున్నారు. చివరగా యువత చేసే ఇలాంటి సేవలు గ్రామానికి ఉపయోగకరంగా ఉన్నాయని ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువత పాల్గొన్నారు.